సాక్షి 24|7

అనంతపురం

శనివారం 19-8-2017



● మూత'బడి'

ఇది సోమఘట్ట పంచాయతీ చెరువుకిందపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు 20 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఉపాధ్యాయుడు లేకపోవడంతో మూడు రోజులుగా పాఠశాల మూతపడింది. ఏడాది కాలంగా మండలంలోని శెట్టిపల్లి పంచాయతీ పెద్దన్నపల్లి పాఠశాల నుంచి ఉపాధ్యాయుడు హనుమంతు డిప్యూటేషన్‌పై వచ్చి పని చేశారు. ఇటీవల ఆయన డిప్యూటేషన్ రద్దు కావడంతో తిరిగి యథాస్థానానికి వెళ్లిపోయారు. అయితే ఇక్కడ ఎవరినీ నియమించకపోవడంతో పాఠశాల మూతపడింది. ఈ నేపథ్యంలో తమ పిల్లల భవిష్యత్ ఏమిటని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

– చిలమత్తూరు:

పంచాయితీ!



గ్రానైట్ మాఫియా బరితెగిస్తోంది. అడ్డొస్తే.. ఎంతటి వారినైనా ఉపేక్షించని పరిస్థితి. ఆదాయానికి గండి పడుతుందనుకుంటే.. అధికారులను ముప్పుతిప్పలు పెట్టడం పరిపాటిగా మారుతోంది. నిజాయితీ అంటే.. మరీ చెలరేగిపోవడం, దారికి రాకపోతే.. బదిలీకి పట్టుపట్టడం వీరి నైజం. ఇక పెద్దాయన అండ ఉండనే ఉంది. ఇంకేముంది.. ఇక్కడ ఉద్యోగం అంటే ముళ్ల కిరీటమే.

విజిలెన్స్ ఏడీ బదిలీకి పట్టు

- భూగర్భ గనుల శాఖలో కలకలం
- గ్రానైట్ మాఫియా తీరు వివాదాస్పదం
- ఇప్పటికే జేసీ అనుచరుడు రవీంద్రరెడ్డి తరఫున ఏడీకి లీగల్ నోటీసు
- తాజాగా ఓ పెద్దమనిషి వద్దకు వ్యవహారం

సాక్షిప్రతినిధి, అనంతపురం:

తాడిపత్రి కేంద్రంగా కొన్నేళ్ల నుంచి గ్రానైట్ మాఫియా చెలరేగిపోతోంది. వీళ్లు చెప్పిన క్వారీల నుంచే వ్యాపారులు రాళ్లు కొనుగోలు చేయాలి? చెప్పిన లారీలనే లోడింగ్‌కు పంపాలి? అడిగినంత ముట్టజెప్పాలి? లేదంటే వ్యాపారం మూత వేసుకోవాల్సిందే. ఆ ప్రాంతంలోని ఓ పెద్ద మనిషి అండతో కొన్నేళ్లుగా ఈ మాఫియా దందా సాగిస్తోంది. అయితే విజిలెన్స్ ఏడీగా ప్రతాప్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాత పరిస్థితి మారిపోయింది. తనదైన శైలిలో దందాకు చెక్ పెట్టడంతో.. అవినీతి బురదచల్లి ఆయనను అడ్డుకునే ప్రయత్నం చేశారు. బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో ఆయన తనకు ప్రాణహాని ఉందంటూ ఉన్నతాధికారులకు

మిగతా 2లో

భళారే విచిత్రం



నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

రైతు కష్టం ఎంత చెప్పుకున్నా తక్కువే. ఉదయం లేచింది మొదలు.. రాత్రి రెప్పవాల్చే వరకు రెక్కలు ముక్కలు చేసుకునే తీరు కడు దయనీయం. ఇలాంటి ఓ అన్నదాత ఉదయించే సూరీడు చిన్నబోయేలా స్వేదం చిందిస్తున్న దృశ్య కావ్యమిది.

16లో

రాయి..తీ



2015 నవంబర్‌లో తుపానుకు పొలాల్లోనే కుళ్లిన వేరుశనగ (ఫైల్)

2015 ఖరీఫ్ పరిహారంపై నీలినీడలు

- నష్టపోయిన రైతులు 15వేల పైనే..
- పెట్టుబడి రాయితీ విషయంలో నోరెత్తని ప్రభుత్వం
- మౌనం దాల్చిన అధికార పార్టీ నేతలు

– అనంతపురం అగ్రికల్చర్:

వివరాలు 2

రాయి..తీ

అనంతపురం అగ్రికల్చర్:

రైతులకు పెట్టుబడి రాయితీ విషయంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. 2015 ఖరీఫ్‌కు సంబంధించి ఇప్పటికీ ఎలాంటి ప్రకటన చేయకపోవడం ఆందోళన కలిగిస్తోంది. పంటకోత తర్వాత సంభవించిన తుపాను వర్షాలకు దెబ్బతిన్న వేరుశనగ పంటకు రూ.23.80 కోట్ల పెట్టుబడి రాయితీ పరిహారం విషయంలో నోరెత్తకపోవడం గందరగోళానికి తావిస్తోంది. ఈ విషయంలో జిల్లా మంత్రులు, అధికార పార్టీ నేతలు కూడా మౌనం వహించడం అనుమానాలకు తావిస్తోంది. 2015లో 4.44లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో వేరుశనగ సాగు చేయగా.. తీవ్ర వర్షాభావం కారణంగా చాలా మండలాల్లో పంట నష్టం వాటిల్లింది. కొన్ని మండలాల్లో పంట దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో ఎట్టకేలకు హెక్టారుకు సరాసరి 670 కిలోలు పండినట్లు అధికారులు నివేదిక పంపడంతో ఇన్‌పుట్ సబ్సిడీకి మంగళం పాడారు. పంటకోత ప్రయోగాలు పరిగణనలోకి తీసుకుంటే దాదాపు సగానికి పైగా మండలాల్లో హెక్టారుకు 300 కిలోలు పండిన దాఖలాలు కూడా లేవు. జిల్లా అంతటినీ ఒకే గాటికి కట్టేయడంతో రైతులకు పరిహారం అందకుండాపోతోంది.

దెబ్బతీసిన తుపాన్లు

పంట కోత సమయంలో వరుస తుపాన్లు వేరుశనగ పంటను బాగా దెబ్బతీయడంతో రైతులకు నష్టం వాటిల్లింది. 2015 నవంబర్‌లో సాధారణ వర్షపాతం 34 మి.మీ కాగా 100 మి.మీ వర్షం కురిసింది. నవంబర్ 2 నుంచి 25వ తేదీ వరకు మూడు తుపాన్లు సంభవించడంతో చాలా మండలాల్లో కోత కోసిన పంట పొలాల్లోనే కుళ్లిపోయి పశువుల మేతకు కూడా పనికిరాకుండా పోయింది. 40 మండలాల పరిధిలో 45 నుంచి 50వేల హెక్టార్లలో వేరుశనగ కుళ్లిపోయి దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపారు. అప్పటి వ్యవసాయశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుతో పాటు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా పొలంబాట బట్టి కుళ్లిన వేరుశనగ పంటను చూసి చలించిపోయారు. ఆ తర్వాత వ్యవసాయ, రెవెన్యూ శాఖలతో పాటు మరో 15 ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తుపానుకు దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేశారు. చివరకు 33 మండలాల పరిధిలో 16,111 హెక్టార్లలో పంట దెబ్బతినగా.. 15,167 మంది రైతులకు రూ.23.80 కోట్లు మేర పంట నష్టం జరిగినట్లు తేల్చారు. ఆ మేరకు పెట్టుబడి రాయితీ ఇవ్వాలని జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి ప్రతిపాదించి 18 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు అతీగతీ లేకపోవడం గమనార్హం. 2016 ఇన్‌పుట్ మంజూరు చేసినా.. 2015 ఇన్‌పుట్‌ను మరచిపోవడంతో ఇస్తారనే ఆశ రైతుల్లో సన్నగిల్లుతోంది.

విద్యార్థులకు మెస్‌చార్జీలు పెంచాలి

అనంతపురం ఎడ్యుకేషన్: విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని సమాజ్‌వాది పార్టీ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎస్పీఎస్‌ఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బీసీ వెల్ఫేర్ డీడీ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. కార్యక్రమంలో ఎస్పీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.అశ్వర్థ, సంఘం నాయకులు హనుమంతు, పవన్, శశియాదవ్, నాని, గోవిందు పాల్గొన్నారు.

14వ బెటాలియన్‌కు ఉద్యోగుల కేటాయింపు

అనంతపురం సెంట్రల్: రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ బెటాలియన్‌లో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులను 14వ బెటాలియన్‌కు బదిలీ చేశారు. శుక్రవారం ఏపీఎస్పీ 14వ బెటాలియన్ కమాండెంట్ వి.జగదీష్ కుమార్‌ను కలిసిన అనంతరం వారు రిపోర్టు చేసుకున్నారు. ఆర్‌ఎస్‌ఐలు ఓబుళరెడ్డి, సంపత్‌కుమార్‌లతో పాటు ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, ఆరుగురు కానిస్టేబుళ్లు ఇక్కడికి బదిలీ అయిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా 14వ బెటాలియన్ విధి విధానాలను కమాండెంట్ వివరించారు.

పంచాయితీ!

▶మొదటిపేజీ తరువాయి

ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత కూడా 'మాఫియా' తీరులో మార్పు లేకపోయింది. పైగా ప్రతాప్‌రెడ్డిని ఎలాగైనా బదిలీ చేయించాలని పెద్దమనిషి వద్ద పంచాయితీ పెట్టారు. అందుకు ఆయన కూడా తలూపినట్లు తెలుస్తోంది. తాడిపత్రిలో 670 దాకా గ్రానైట్ మిషన్లు ఉండగా.. వీటికి మడకశిర, చిత్తూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాల నుంచి గ్రానైట్ రాళ్లు వస్తున్నాయి. తాడిపత్రి చుట్టుపక్కల ఎక్కడా క్వారీలు లేవు. అయినా ఇక్కడ గ్రానైట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. పదుల సంఖ్యలోని మిషన్లు చూస్తుండగానే వందల్లోకి చేరాయి. గ్రానైట్ వ్యాపారులు కళ్లెదుట కోట్లకు పడగలెత్తారు. భారీ భవంతులు నిర్మించారు. ఇవన్నీ గమనించిన ఓ పెద్దమనిషి కన్ను గ్రానైట్ వ్యాపారంపై పడింది. ఈ సామ్రాజ్యాన్ని తన గుప్పిట్లోకి తెచ్చుకుని అనుచరులను ఉసిగొలిపారు. వీరంతా మాఫియాగా ఏర్పడి.. మొదట భూగర్భ గనుల శాఖ అధికారులను మచ్చిక చేసుకుని, ఆ తర్వాత వ్యాపారులు తమ కనుసన్నల్లో మెలిగేలా దారికి తెచ్చుకున్నారు. అప్పటికే సాగుతున్న జీరో వ్యాపారానికి కప్పం కట్టాలని ఆదేశించారు. లేదంటూ వ్యాపారం నడవదంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. చేసేది లేక వ్యాపారులంతా 'జీ హుజూర్' అనేశారు. ఇలా.. రెండేళ్ల పాటు వీళ్లు ఆడిందే ఆట.. పాడిందే పాటగా వ్యాపారం సాగింది. ఆగస్టు 21, 2015లో గుత్తి విజిలెన్స్ ఏడీగా ప్రతాప్‌రడ్డి బాధ్యతలు చేపట్టాక పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది.

ప్రతాప్‌రెడ్డికి బెదిరింపులు

ఏడీ ప్రతాప్‌రెడ్డి రెండేళ్లుగా తనిఖీలు చేసి భూగర్భ గనుల శాఖ ఆదాయాన్ని భారీగా పెంచారు. దీంతో అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడింది. దీన్ని తాడిపత్రి, అనంతపురంలోని భూగర్భగనులశాఖ అధికారులు కొందరు కూడా జీర్ణించుకోలేకపోయారు. ప్రతాప్‌రెడ్డిని లొంగదీసుకునేందుకు విఫలయత్నం చేసిన గ్రానైట్ మాఫియా.. మైనింగ్ అధికారులతో చేతులు కలిపి ప్రతాప్‌రెడ్డిని బదిలీ చేయించేందుకు యత్నించారు. అవినీతి ఆరోపణలు చేయించారు. వీటన్నింటినీ ఉన్నతాధికారులు కొట్టిపారేశారు. ఆ తర్వాత బెదిరింపులకు దిగారు. ఈ నేపథ్యంలో ప్రతాప్‌రెడ్డి తనకు ప్రాణహాని ఉందని ఐదుగురు పేర్లతో ఉన్నతాధికారులకు ఈ నెల 2న లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదు తర్వాత బదిలీపై పట్టు

తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి పీఏ రవీంద్రరెడ్డి పేరు కూడా ఏడీ ఫిర్యాదులో ఉంది. స్టీఫెన్ రవీంద్ర హయాంలో ఇతనికి కౌన్సెలింగ్ ఇచ్చారని అందులో పేర్కొన్నారు. దీనిపై రవీంద్రరెడ్డి.. ప్రతాప్‌రెడ్డికి లీగల్ నోటీసు పంపారు. తనకు కౌన్సెలింగ్ ఇవ్వలేదని నోటీసులో స్పష్టం చేశారు. ఈ తతంగం తర్వాత ప్రతాప్‌రెడ్డి వైజాగ్ వెళ్లిపోయారు. అక్కడ పనిచేస్తున్న సమయంలో ఆయన పరిధిలోని కొన్ని కోర్టు కేసులకు సంబంధించి కొద్దిరోజులుగా వైజాగ్‌లోని ఉంటున్నారు. ఈ క్రమంలో ప్రతాప్‌రెడ్డి బదిలీ అయ్యారనే ప్రచారం గ్రానైట్ వ్యాపారుల్లో నడిచింది. లాంగ్‌లీవ్‌లో వెళ్లారని, ఇక తిరిగి విధులకు హాజరు కారని కూడా ఓ వర్గం ప్రచారం చేస్తోంది. అయితే ప్రతాప్‌రెడ్డి ఆన్‌డ్యూటీలో వెళ్లారని.. తిరిగి విధులకు హాజరుకానున్నారని తెలిసి.. గ్రానైట్ మాఫియా ఓ పెద్దమనిషి వద్ద పంచాయితీ పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో భూగర్భ గనులశాఖ మంత్రి సుజయకృష్ణరంగారావుతో మాట్లాడి ప్రతాప్‌రెడ్డిని బదిలీ చేయిస్తానని సదరు పెద్దమనిషి హామీ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఇదిలాఉంటే ప్రతాప్‌రెడ్డి విషయంలో ఉన్నతాధికారులు పూర్తి సానుకూలంగా ఉన్నారు. ఈ క్రమంలో రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ప్రతాప్‌రెడ్డి నిజాయితీకి బదిలీ బహుమానంగా ఇస్తారా? లేదంటే ఒత్తిళ్లను తోసిపుచ్చి కొనసాగిస్తారా? అనేది చర్చనీయాంశంగా మారింది.

ఫుల్‌టైం పీహెచ్‌డీ

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల(క్యాంపస్)లో 2017-18 విద్యా సంవత్సరం నుంచి ఫుల్‌టైం పీహెచ్‌డీ ప్రోగ్రాం అందుబాటులోకి రానుంది. ఇది వరకు కేవలం ఎక్స్‌టర్నల్ పీహెచ్‌డీ (పార్ట్‌టైం) ప్రోగ్రాం మాత్రమే ఉంది. నాణ్యమైన పరిశోధనలే విశ్వవిద్యాలయాల గుర్తింపుకు గీటురాయిగా మారిన నేపథ్యంలో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. జేఎన్‌టీయూ అనంతపురం పరిధిలో చెప్పుకోదగ్గ పరిశోధనలు, ఆవిష్కరణలు లేవు. అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల్లో పీహెచ్‌డీ పూర్తి చేసిన వారి కొరత ఉండటంతో ఎక్స్‌టర్నల్ పేరుతో ఎక్కువ మందికి అవకాశం కల్పించారు. అయితే తాజాగా నాణ్యమైన పరిశోధనలపై దృష్టి సారిస్తుండడంతో ఫుల్‌టైం పీహెచ్‌డీని అందుబాటులోకి తీసుకొచ్చారు.

అకడమిక్ స్టాండింగ్ కమిటీ సిఫార్సులు పరిగణనలోకి..

వర్సిటీ అకడమిక్ స్టాండింగ్ కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకొని జేఎన్‌టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల, జేఎన్‌టీయూ కలికిరి, జేఎన్‌టీయూ పులివెందులలో పనిచేస్తున్న రెగ్యులర్ ఫ్యాకల్టీకి మూడు సీట్లు చొప్పున అదనంగా కల్పించారు. ప్రస్తుతం 40 మంది సూపర్‌వైజర్లు(గైడ్స్) అందుబాటులో ఉన్నారు. మొత్తం 120 పీహెచ్‌డీ సీట్లతో నూతనంగా అడ్మిషన్లు కల్పించనున్నారు. ఇందుకోసం నోటిఫికేషన్‌ను విడుదల చేశారు.


జేఎన్‌టీయూ పాలకభవనం

ఎగ్జిక్యూటివ్ కోటాలో పార్ట్‌టైం పీహెచ్‌డీ ప్రోగ్రాం..

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వారు, జాయింట్ స్టాక్ కంపెనీలో పనిచేస్తూ .. కనీసం అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయికి తగ్గని కేడర్‌లో పనిచేస్తుండాలి. పీజీ(ఎంటెక్, ఎంబీఏ, ఎమ్మెస్సీ)లో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి.
- రూ.5 కోట్లు టర్నోవర్ కలిగిన కంపెనీలో 5 సంవత్సరాలు తగ్గని అనుభవంతో పాటు పీజీలో 55 శాతం ఉత్తీర్ణులై ఉండాలి.
- శాస్త్రవేత్తలు, జాతీయ, రాష్ట్ర పరిశోధన సంస్థల్లో పనిచేస్తున్నవారు.
- సివిల్ సర్వీసెస్, గ్రూప్-1 అధికారులు , పీజీలో 55 శాతం ఉత్తీర్ణత.
- ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అయి ఉండి పీజీలో 55 శాతం ఉత్తీర్ణత.

ఫుల్‌టైం ప్రోగ్రాం..

ఫారిన్ నేషన్స్ విద్యార్థులకు.. ఏదైనా ఫండింగ్ ఏజెన్సీ ద్వారా లబ్ధి పొందే వారు ఫుల్‌టైం పీహెచ్‌డీ ప్రోగ్రాం చేయడానికి అర్హులుగా పేర్కొన్నారు. డీఎస్‌టీ, డీబీటీ, సీఎస్ఐఆర్, బీఆర్‌ఎన్‌ఎస్ తదితర 43 ఫండింగ్ ఏజెన్సీల ద్వారా వివిధ ప్రాజెక్టులు నిర్వహించుకోవచ్చు. అయితే అవి కచ్చితంగా జేఎన్‌టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలలో మాత్రమే చేపట్టాలి.

నూతనంగా జేఎన్‌టీయూ అనంతపురంలో అమలు

- విదేశీ విద్యార్థులు, పరిశ్రమల్లో పనిచేస్తున్న వారికి అవకాశం
- ఇప్పుడున్న పీహెచ్‌డీ సీట్ల కంటే 120 పెంపు
- నోటిఫికేషన్ విడుదల

అదనంగా పీహెచ్‌డీ సీట్లు కేటాయించాము

ఫుల్‌టైం , విదేశీ విద్యార్థులు, పరిశ్రమల్లో పనిచేస్తున్న వారు పరిశోధనలు కొనసాగించడానికి అవకాశం కల్పిస్తున్నాం. ఇప్పటికే ఉన్న సీట్ల కంటే అదనంగా మరో 120 సీట్లు కేటాయించాం. ఫుల్‌టైం ప్రోగ్రాంలో అడ్మిషన్ పొందే వారికి ఫండింగ్ ఏజెన్సీలను ఫెలోషిప్ కల్పిస్తున్నాయి. ఈ ఏడాది నూతనంగా ఫుల్‌టైం ప్రవేశ పెడుతున్నాం. నాణ్యమైన పరిశోధనలు పెంపొందించడానికి కృషి చేస్తున్నాం.

–ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్, జేఎన్‌టీయూ అనంతపురం

- పెళ్లికి ముందురోజు అదృశ్యమైన యువకుడు
- మూడు రోజుల తర్వాత అనుమానాస్పదస్థితిలో మృతి
- రైలుకిందపడి ముక్కలు ముక్కలైన శరీరం

విషాదాంతం

పెళ్లికి ముందే ఆ యువకుడి జీవితం ముక్కలైంది. తాళి కట్టడానికి ఒక రోజు ముందు అదృశ్యమైన యువకుడు మూడు రోజుల తర్వాత విగతజీవిగా కనిపించాడు. పెళ్లి సందడి కనిపించాల్సిన ఇల్లు శోకసంద్రంగా మారింది.



సంఘటన ప్రదేశంలో పోచనపల్లి గ్రామస్తులు(ఇన్‌సెట్‌లో) పవన్‌కుమార్ (ఫైల్)


హిందూపురం అర్బన్:

మేనకోడలి మెడలో తాళి కట్టాల్సిన యువకుడు అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. హిందూపురం పట్టణ శివారులోని కొటిపి రైల్వేగేటు సమీపాన శరీరం ముక్కలుముక్కలై కనిపించింది. వివరాలిలా ఉన్నాయి. మునిసిపాలిటీ పరిధిలోని పోచనపల్లికి చెందిన పవన్‌కుమార్ (28) చేనేత కార్మికుడు. ఈ నెల 16న మేనకోడలితో వివాహం కావాల్సి ఉంది. 15వ తేదీ పసుపు పూసే కార్యక్రమం జరగాల్సిఉం ది. అయితే ఆరోజు మధ్యాహ్నం చెప్పులు కొనుక్కోవడానికి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఆరా తీయగా.. అంబేడ్కర్ సర్కిల్‌లోని ఓ చెప్పుల దుకాణం వద్ద ద్విచక్రవాహనాన్ని వదిలి ఎక్కడికో వెళ్లిపోయినట్లు తెలిసింది. అనంతరం బంధువులు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం కొటిపి రైల్వేగేటు సమీపాన రైలుకిందపడి ముక్కలైన మృతదేహం గురించి సమాచారం అందింది. రైల్వే పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహం వద్ద ఏటీఎం కార్డు, తిరుపతి నుంచి వచ్చినట్లు రైలు టికెట్ లభ్యమయ్యాయి. ఏటీఎం కార్డు చిరునామా ఆధారంగా.. మృతదేహం పవన్‌కుమార్‌ది అని నిర్ధారించి బంధువులకు సమాచారం అందించారు. పసుపు బట్టల్లో చూడాల్సిన యువకుడిని మాంసపు ముద్దగా చూడాల్సి వచ్చిందంటూ బంధువులు రోదించారు. పెళ్లి ఇష్టం లేక ఆత్మహత్య చేసుకున్నాడా? లేక ఎవరైనా ఇతన్ని హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరించారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పవన్‌కుమార్ ఆత్మహత్య చేసుకునేంత పిరికి వాడు కాదని బంధువులు వాపోతున్నారు.

కూలిన ఇంటి పైకప్పు నిర్మాణం

- ముగ్గురు కూలీలకు గాయాలు





పై కప్పు కూలిన ఇంటి నిర్మాణం (ఇన్‌సెట్‌లో) చిక్సిత పొందుతున్న సర్పంచ్ లక్ష్మీనారాయణమ్మ

పెద్దపప్పూరు: నిర్మాణంలో ఉన్న ఇంటి పైకప్పు కూలడంతో ముగ్గరు మహిళా కూలీలకు గాయాలయ్యాయి. బాధితుల్లో మహిళా సర్పంచ్ కూడా ఉన్నారు. వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని రామకోటి కాలనీలో పెద్దపప్పూరుకు చెందిన వెంకటేశ్ ఇంటి నిర్మాణం చేపట్టాడు. శుక్రవారం ఇంటి పై కప్పు కోసం పాత దంతెలు వాడటంతో అవి ఒక్కసారిగా విరిగిపోయాయి. దీంతో కూలి పనులకు వచ్చిన పెద్దపప్పూరు సర్పంచ్ లక్ష్మీనారాయణమ్మతోపాటు తాడిపత్రి మండలం పెద్దపడమలకు చెందిన మరో ఇద్దరు మహిళా కూలీలు వరలక్ష్మీ, అంజనమ్మ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు హుటాహుటిన వారిని ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం సర్పంచ్‌ను అనంతపురంలోని ఆస్పత్రికి తరలించారు.





గాయపడిన వరలక్ష్మీ, అంజనమ్మ

ఐసీడీఎస్ భవనం ప్రారంభోత్సవానికి వసూళ్లు!

ఒక్కో అంగన్‌వాడీ కార్యకర్త నుంచి రూ.300



సీడీపీఓ నూతన భవనం

గుత్తి: ఐసీడీఎస్ గుత్తి ప్రాజెక్ట్ నూతన భవన ప్రారంభం అంగన్‌వాడీ కార్యకర్తలకు భారంగా మారింది. ఒక్కొక్క కార్యకర్త నుంచి రూ.300 వసూలు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే పట్టణంలోని ఏడీఏ కార్యాలయం వద్ద రెండేళ్ల క్రితం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఏడాది క్రితం నిర్మాణం పూర్తయ్యింది. అయితే భవనం ప్రారంభానికి రాజకీయ గ్రహణం పట్టుకుంది. టీడీపీ మండల స్థాయి ప్రజా ప్రతినిధి తనకు కమీషన్ (గుడ్ విల్) ఇవ్వనిదే ప్రారంభించడానికి వీలులేదని తాళాలను తన వద్దే ఉంచుకున్నాడు. ఈ నేపథ్యంలో 'ఐసీడీఎస్ కార్యాలయ భవనం ప్రారంభానికి రాజకీయ గ్రహణం' అనే శీర్షికన సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీంతో ఆ ప్రజా ప్రతినిధి ఐసీడీఎస్ సీడీపీఓ సుగుణమ్మను పిలిచి తాళాలు ఇచ్చారు. అయితే ప్రారంభానికి రూ.లక్ష దాకా ఖర్చు అవుతుందని భావించిన ఐసీడీఎస్ అధికారులు అంగన్‌వాడీ కార్యకర్తల నుంచి రూ.300 చొప్పున వసూలు చేశారని సమాచారం. ప్రాజెక్ట్ పరిధిలోని 323 అంగన్‌వాడీ కేంద్రాల నుంచి రూ.300 చొప్పున వసూలు చేస్తే రూ. 96,900 అవుతుంది. అసలు ఐసీడీఎస్ కార్యాలయ భవనం ప్రారంభానికి అంగన్‌వాడీ కార్యకర్తలు ఎందుకు డబ్బులు ఇవ్వాలో ఎవరికీ అర్థం కావడం లేదు. పట్టణానికి చెందిన సుమారు 10 మంది దాకా అంగన్‌వాడీ కార్యకర్తలు తాము డబ్బులు ఇచ్చామని చెబుతున్నారు. అయితే తమ పేర్లు బయటకు చెప్పొద్దని ప్రాధేయపడ్డారు. పేర్లు బయటకు వస్తే తమపై ఐసీడీఎస్ అధికారులు కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటారన్నారు. అసలే అరకొర జీతాలతో కాలం వెళ్లదీస్తున్న అంగన్‌వాడీలకు ఇది గుది బండగా తయ్యారైంది.

విచారణ చేస్తాం..

డబ్బు వసూలు విషయంపై సీడీపీఓను వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆమె అందుబాటులోకి రాలేదు. ఏసీడీపీఓ లలితమ్మను ఫోన్‌లో సంప్రదించగా తాము సీడీపీఓ భవన ప్రారంభానికి ఎవరి నుంచీ డబ్బు వసూలు చేయలేదన్నారు. డబ్బులు వసూలు చేసినట్లు వస్తున్న ఆరోపణలపై విచారణ చేస్తామన్నారు. ఒక వేళ ఎవరైనా వసూలు చేసినట్లు తెలిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తికి జైలు

పామిడి: కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగించిన కేసులో ముద్దాయికి మూడు నెలల జైలుశిక్ష పడింది. వివరాలిలా ఉన్నాయి. 2013లో పామిడిలోని మంజు థియేటర్ వద్ద స్థానికులు నాగభూషణం అలియాస్ భూషి, రవి తన విధులకు ఆటంకం కలిగించారని కానిస్టేబుల్ వెంకటేష్ అప్పట్లో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్‌ఐ మహానంది కేసు నమోదు చేశారు. ఏ-1 ముద్దాయి నాగభూషణంపై నేరం రుజువు కావడంతో గుత్తి జేఎఫ్‌సీఎం కోర్టు మూడు నెలల జైలుశిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధించినట్లు పామిడి ఎస్‌ఐ రవిశంకర్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం తెలిపారు. ఏ-2 నిందితుడు రవిపై కేసు కొట్టివేశారన్నారు.

యువకుడు ఆత్మహత్యాయత్నం



చికిత్స పొందుతున్న నరసింహులు

తలుపుల : గోపాల మిత్రగా విధుల్లోకి తిరిగి తీసుకుంటామని ఆశ కల్పించి, చివరికి చేతులెత్తేయడంతో మనస్తాపానికి గురైన జి.సి.నరసింహులు (28) శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఎదుట పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. సహచర గోపాల మిత్రలు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. జి.సి.నరసింహులు పదేళ్లపాటు గోపాలమిత్రగా సేవలందించాడు. ఏడాది కిందట విధుల నుంచి తొలగించారు. తనను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఉన్నతాధికారులు, రాజకీయ నాయకుల వద్దకు కాళ్లరిగేలా తిరిగాడు. న్యాయం చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇటీవల కొత్తవారికి అవకాశం కల్పించారు. దీంతో ఇక తాను ఎలా బతకాలంటూ మనస్తాపానికి గురైన నరసింహులు శుక్రవారం ఆత్మహత్యాయత్నం చేశాడు. వెంటనే అతడిని స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

ప్రేమపెళ్లికి ఒప్పుకోలేదని...



యువతికి కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

అనంతపురం సెంట్రల్: ప్రేమ విఫలమైందనే కారణంతో ఓ యువతి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోవడానికి యత్నించింది. ఈ ఘటన శుక్రవారం సాయంత్రం నగరంలో కలకలం సృష్టించింది. స్థానికులు తెలిపిన మేరకు... నగరంలో బుడ్డప్పనగర్‌కు చెందిన ఓ యువతి అదే ప్రాంతానికి చెందిన యువకుడిని ప్రేమించింది. అయితే సదరు యువతికి తల్లిదండ్రులు లేరు. దీంతో ఆమెను పెళ్లి చేసుకోవడానికి ప్రియుడితోపాటు వారి బంధువులు నిరాకరించారు. మనస్థాపం చెందిన యువతి పీటీసీ వద్ద గల ఓవర్ బ్రిడ్జి సమీపంలో రైలు కింద పడేందుకు యత్నించింది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ట్రాఫిక్ ఎస్‌ఐ వీరేష్ టూటౌన్ బ్లూకోల్ట్ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే ఆమెను రక్షించి మహిళా పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

మహిళకు తీవ్రగాయాలు



తీవ్రంగా గాయపడిన భవానీ

తనకల్లు: దీపంలోకి కిరోసిన్ పోస్తూ మంటలు అంటుకోవడంతో భవానీ అనే మహిళ తీవ్రంగా గాయపడిన సంఘటన మండల పరిధిలోని పరాకువాండ్లపల్లిలో శుక్రవారం చోటు చేసుకొంది. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.... ఇంట్లో చీకటిగా ఉండటంతో భవాని దీపం అంటించింది. అయితే కొద్దిసేపటి తరువాత దీపంలో కిరోసిన్ అయిపోవడంతో మూతను తీసి పక్కన పెట్టింది. అయితే ఆ సమయంలో దీపం మూతకున్న ఒత్తి వెలుగుతోంది. ఇది గమనించకుండా భవానీ క్యాన్లో ఉన్న కిరోసిన్‌ను దీపంలోకి పోస్తూ ఉండగా ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో భవానీ తీవ్రంగా గాయపడింది. స్థానికులు వెంటనే చికిత్స కోసం తనకల్లు ప్రభుత్వాస్పత్రికి తీసుకురాగా, ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు 108లో కదిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

అనంతపురం | శనివారం | ఆగస్టు | 19 | 2017 సాక్షి

భవిష్యం



మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.

మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు

భూగర్భజలాలు పెంపొందించడమే లక్ష్యం

• **ఆర్డీటీ ఎకాలజీ డైరెక్టర్ నాగేశ్వర రెడ్డి**

కూడేరు: అనంతపురంలో భూగర్భ జలాలు పెంపొందించడమే లక్ష్యంగా ఆర్డీటీ పెట్టుకుందని ఆర్డీటీ ఎకాలజీ డైరెక్టర్ నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. కూడేరు మండల పరిధిలోని చోళసముద్రంలో సర్వేనంబర్ 13లో గల సుమారు 40 ఎకరాల ఆంజనేయస్వామి మాన్యంలో చెరువును ఏర్పాటు చేసేందుకు ఆర్డీటీ ముందుకు వచ్చింది. శుక్రవారం చెరువు నిర్మాణానికి ఆ సంస్థ డైరెక్టర్ నాగేశ్వరరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చెరువు ఏర్పాటు చేసుకోవడానికి గ్రామస్తులంతా ఐక్యతగా ముందుకు వచ్చి సుమారు రూ. 6 లక్షలు కాంట్రిబ్యూషన్ ఇవ్వడం అభినందనీయమన్నారు. చెరువు నిర్మాణానికి ఆర్డీటీ సుమారు రూ.64 లక్షల నిధులను మంజూరు చేసిందన్నారు. తీవ్ర వర్షాభావంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయన్నారు. దీంతో బోర్లలో నీరు తగ్గిపోవడంతో సాగు,తాగునీరు అందక రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు.ఇలాంటి తరుణంలో భూగర్భ జలాల పెంపుకు చెక్‌డ్యాంలు, చెరువులు నిర్మించడానికి ఆర్డీటీ చర్యలు చేపడుతోందన్నారు. చెరువులోకి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని సరఫరా అయ్యేలా ప్రణాళికను సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టుకొని వాటిని పొదుపుగా వాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. చెరువు నిర్మాణానికి గ్రామస్తులు అంతా కలిసి కట్టుగా ఉండి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రెమ్మ, ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ వసంతలత, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఆర్డీటీ టెక్నికల్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి,ఎస్టీఎల్ సుధాకర్ రెడ్డి, ఎస్ఎంఎస్ అంకాల్‌రెడ్డి, ఎస్టీఓ అరుణ్, సిప్లాన్ డ్రగ్స్ అధినేత అనంతయ్య, రవికృప రామానాయుడు, ఆర్ఐ అండ్లకూరప్ప, వీఆర్వో కదిరప్ప, పంచాయతీ కార్యదర్శి మంజునాథ్,డీలర్ కేశన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీటీ ఎకాలజీ డైరెక్టర్ నాగేశ్వర రెడ్డి

తిరుమల సమాచారం



తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

కమ్యూనిటీ పోలిసింగ్‌తో ఉపాధి అవకాశాలు

• **డీఎస్పీ కరీముల్లాషరీఫ్**



మాట్లాడుతున్న డీఎస్పీ కరీముల్లా షరీఫ్

హిందూపురం అర్బన్: కమ్యూనిటీ పోలిసింగ్‌తో యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ప్రజలకు రక్షణ ఉంటుందని డీఎస్పీ కరీముల్లా షరీఫ్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆదివారం పరిగి రోడ్డులోని కంచికామాక్షి కల్యాణమండపంలో యువతకు అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామన్నారు. డీఆర్‌డీఏ సహకారంతో యువతకు వివిధ ఉపాధి కోర్సులపై నెల రోజుల పాటు శిక్షణ అందిస్తామన్నారు. కంప్యూటర్, సెల్‌ఫోన్ రిపేరీ, మోటారు రిపేరీ, కుట్టుమిషన్ తదితర వృత్తులపై నిపుణులతో శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. శిక్షణ సమయంలో వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తామన్నారు. శిక్షణ అనంతరం విద్యార్హత ఆధారంగా వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పనకు కృషిచేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీఐ మధుభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కళాతపస్వి విశ్వనాథ్ రాక

అనంతపురం కల్చరల్: కళాతపస్వి కె.విశ్వనాథ్ శనివారం అనంతపురానికి రానున్నారు. ఈనెల 13న శంకరాభరణం చిత్ర గీతాలపై జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. అందులో విజేతలకు సాయంత్రం 6 గంటలకు స్థానిక త్యాగరాజ సంగీత సభలో జరిగే కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొని బహుమతులందిస్తారు. 20న తాడిపత్రిలో జరగనున్న కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు.

భోజన ఏజెన్సీలకు గ్యాస్ కనెక్షన్లు తప్పనిసరి

అనంతపురం అర్బన్: జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన ఏజెన్సీలు తప్పనిసరిగా వంట గ్యాస్ కనెక్షన్ తీసుకోవాలని నిర్వాహకులకు జిల్లా సరఫరాల శాఖ అధికారి శివరాంప్రసాద్ ఆదేశాలను జారీ చేశారు. ప్రతి ఏజెన్సీ ఒక రోజు వ్యవధిలో గ్యాస్ కనెక్షన్ తీసుకోవాలని చెప్పారు. ఏజెన్సీలను ప్రత్యేక కేటగిరీ కింద పరిగణించి గృహావసర కనెక్షన్ ఇస్తారని తెలిపారు. గ్యాస్ కనెక్షన్ తీసుకున్న, తీసుకోని వివరాలను అందించాలని సీఎస్‌డీటీలను ఆదేశించారు. నిర్దేశించిన గడువులోపు కనెక్షన్ తీసుకొని ఏజెన్సీలపై చర్యలు ఉంటాయన్నారు.

క్రీడాకారులకు సన్మానం

అనంతపురం సప్తగిరి సర్కిల్: జిల్లాలో 2016–17 క్రీడా సంవత్సరంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు సన్మానం నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీఓ బాషామోహిద్దీన్ తెలిపారు. రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 29న క్రీడాకారులకు సన్మానిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 29 సాయంత్రం స్థానిక ఇండోర్ స్టేడియంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులు ఈ నెల 27 సాయంత్రం 6 గంటల లోపు పూర్తి వివరాలతో 08554–243175 నెంబరులో సంప్రదించాలన్నారు.

21న బీఎస్ఎన్ఎల్ మెగా మేళా

అనంతపురం రూరల్: బీఎస్ఎన్ఎల్ సంస్థ ఈనెల 21నుంచి 24వరకు మెగా మేళాను నిర్వహిస్తున్నట్లు సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ విశ్వనాథ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 80ప్రాంతాల్లో రోడ్‌షోలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మొబైల్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కసాపురం ఆలయ సమాచారం



గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామివారికి శనివారం నిర్వహించే పూజల వివరాలు.

- వేకువజామున 4.15 గంటలకు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం.
- 5.30 గంటలకు అలంకరణ నిజరూప దర్శనం.
- ఉదయం 6.30 గంటలకుప్రత్యేక పుష్పాలంకరణ, నిత్య పూజలతో భక్తులకు దర్శనం.
- ఉదయం 11.30 గంటలకు మహా నివేదన.
- మధ్యాహ్నం 12.30 గంటలకు మహా మంగళహారతి, పూజల నసాగింపు.
- రాత్రి 8.30 గంటలకు రామలక్ష్మణసహిత ఆంజనేయస్వామివార్ల ప్రాకారోత్సవం.
- రాత్రి 9 గంటలకు మహా మంగళహారతితో ఆలయం మూసివేత.

వాతావరణం

రానున్న 24 గంటల్లో మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్ణాటక, ఒడిశా ఛతీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవోచ్చు. గుజరాత్, రాజస్తాన్, పంజాబ్, హరియాణాల్లో పొడి వాతావరణం ఉంటుంది.

అనంతపురం వాతావరణం

గరిష్టం కనిష్టం

32.3°/25.1°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	37.8	29.0
కోల్‌కతా	31.8	29.0
బెంగళూరు	28.9	20.4
ముంబై	31.5	26.0
చెన్నై	34.1	22.2

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	34.2/24.5	తాడేపల్లిగూడెం	29.4/24.7
తిరుపతి	34.2/24.5	విశాఖపట్నం	28.6/25.8
కడప	33.3/24.5	ఖమ్మం	28.1/19.6
నెల్లూరు	33.2/26.6	కాకినాడ	28.0/26.0
అనంతపురం	32.3/25.1	గుంటూరు	28.0/24.8
నల్లగొండ	31.2/25.6	మెదక్	27.8/21.8
ఒంగోలు	31.1/25.8	విజయవాడ	27.7/25.4
కర్నూలు	30.9/25.9	వరంగల్	27.6/24.5
మహబూబ్‌నగర్	29.7/24.5	ఆదిలాబాద్	27.0/22.6
శ్రీకాకుళం	29.5/25.5	కరీంనగర్	26.6/24.4
విజయనగరం	29.5/25.5	నిజామాబాద్	26.3/24.4
ఏలూరు	29.4/24.7	హైదరాబాద్	26.1/23.9
రాజమండ్రి	29.4/24.7	రంగారెడ్డి	26.1/23.9

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	ఈట్ అవుట్
ఉ.11.30	పొలిటికల్ కారిడార్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	సరదాగా కాసేపు
రా.08.30	బతుకు చిత్రం
రా.09.00	న్యూస్ 360
రా.09.30	జ్యాక్ బాక్స్
రా.10.30	మూవీ మ్యాటర్స్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్



హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 డేరింగ్‌బాజ్ 2



రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు :

అనంతపురం న్యూసిటీ- బాలకృష్ణారావు : 9885656873
అనంతపురం అర్బన్- విజయభాస్కర్ : 9010312451
అనంతపురం సిటీ - మంజునాథ : 9441888612
అనంతపురం సెంట్రల్- రమణారెడ్డి : 8885845631
అనంతపురం టౌన్- మున్వర్‌బాషా : 9010311197
అనంతపురం ఎడ్యుకేషన్- నగేష్ : 9010756716
అనంతపురం అగ్రికల్చర్- రామలింగారెడ్డి : 9010310799
అనంతపురం కల్చరల్- మురళీకృష్ణ : 9010748990

సౌకర్యాలు మృగ్యం!

ప్రమాదంలో పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం

అనంతపురం న్యూసిటీ:

ప్రజారోగ్యం కోసం పనిచేసే కార్మికులకు కనీస సౌకర్యాలందించడంలో పాలకులు, అధికారులు విఫలమవుతున్నారు. నిత్యం నగర సుందరీకరణ కోసం పాటు పడే కార్మికుల పట్ల అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. కాలువల్లో పూడికతీత పనులు, చెత్తకుండీల్లో ఎటువంటి గ్లౌజ్‌లు ధరించకుండా, మాస్కులు వేసుకోకుండా వారు చేస్తున్న పనులు గొప్ప సాహసమేనని చెప్పాలి. దశలవారీగా ఇవ్వాల్సిన కనీస సౌకర్యాలందించడంలో అధికారులు నిర్లిప్తత ప్రదర్శిస్తున్నారు. ఏడాదికి ఒక్కసారైనా వారి సౌకర్యాల కల్పనపై దృష్టి సారించడం లేదు.

● నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో 638 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిలో రెగ్యులర్ 229, కాంట్రాక్ట్ ఉద్యోగులు 409 మంది పని చేస్తున్నారు. వీరికి పూర్తిస్థాయిలో పనిముట్లు అందించడం లేదు. చేతికి గ్లౌజులు, మాస్కులు, గంపలు, పారలు, కొబ్బరినూనె, చెప్పులు, ఆప్రాన్, సబ్బులు, ఇనుప కడ్డీలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



కమిషనర్ పీవీవీఎస్ మూర్తి సాక్షిగా చేతులతో పూడిక తీస్తున్న కార్మికులు(ఫైల్)

● ఈ సమస్యలపై కార్మిక సంఘాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. అధికారులు సీఎం పర్యటన పేరుతో పనులు చేయించుకోవడం తప్ప కార్మికులకందించే మౌలిక సదుపాయల కల్పిన విషయంలో ఘోరంగా విఫలమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

క్షీణిస్తున్న ఆరోగ్యం

ప్రజారోగ్యం కోసం పాటుపడే కార్మికులకు కనీస పనిముట్లతో పనిచేయకపోవడంతో వారి ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. వాస్తవంగా నగరపాలక సంస్థలో పని చేసే కార్మికులు 50 ఏళ్లు వచ్చే సరికి వారు మంచాన పడే పరిస్థితి నెలకొంది. తీవ్రమైన ఇన్‌ఫెక్షన్‌తో వారు త్వరితగతిన అనారోగ్య పాలవుతారు. నెలలో నాలుగు రోజుల పాటు ఏదో ఒక సమస్యతో ఇబ్బంది పడుతున్నా పాలకుల్లో చలనం రావడం లేదు.

చిత్తశుద్ధి ఏదీ..?

చిత్తశుద్ధి ఏదీ..?– నాగేంద్ర, సీపీఎం



[illegible]

పనిముట్లు ఇప్పించేలా చర్యలు తీసుకుంటాం



[illegible]

హాస్టళ్ల ఉద్యోగులకు డ్రెస్‌కోడ్ అమలు



ఉద్యోగినులకు డ్రెస్‌ను పంపిణీ చేస్తున్న ఎస్కేయూ వీసీ సతీమణి సుగుణ, పక్కన వీసీ రాజగోపాల్

ఎస్కేయూ: వర్సిటీలోని వివిధ హాస్టళ్లలో పనిచేసే ఉద్యోగులకు డ్రెస్ కోడ్‌ను అమలు చేస్తున్నారు. శుక్రవారం ఒక్కో ఉద్యోగికి రెండు జతల దుస్తులను ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ కే.రాజగోపాల్ పంపిణీ చేశారు. ఉద్యోగినులకు వీసీ సతీమణి సుగుణ అందవేశారు. కార్యక్రమంలో ఎస్కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే.సుధాకర్ బాబు, వార్డెన్ ప్రొఫెసర్ హుస్సేన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్వీ పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

అనంతపురం న్యూసిటీ: క్రీడల్లో రాణించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మేయర్ స్వరూప అభిప్రాయపడ్డారు. శుక్రవారం రాజేంద్ర నగరపాలక సంస్థ హై స్కూల్‌లో జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి మేయర్ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ నెల 5 నుంచి రెండు రోజులు పాటు అమ్మ సోషియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాలలో క్రికెట్ పోటీలు జరిగాయి. అందులో రాజేంద్ర నగరపాలక పాఠశాల విజేతగా నిలవగా, రన్నర్‌గా పొట్టి శ్రీరాములు స్కూల్ నిలిచింది. కార్యక్రమంలో గ్రామీణ బ్యాంకు మేనేజర్ జయసింహారెడ్డి, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం కమలాకర్, అమ్మ సోషియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కో ఆర్డినేటర్ నవీన్ పాల్గొన్నారు.



రాజేంద్ర స్కూల్ విద్యార్థులకు ట్రోఫీని అందజేస్తున్న మేయర్ స్వరూప

శ్రీ చైతన్య స్కూల్‌లో ఎంఆర్ వ్యాక్సినేషన్



విద్యార్థులకు వేస్తున్న ఎంఆర్ వ్యాక్సినేషన్‌ను పర్యవేక్షిస్తున్న ఏజీఎం సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ రాజశేఖర్

అనంతపురం మెడికల్: నగరంలోని కోర్టు రోడ్డులో ఉన్న శ్రీ చైతన్య స్కూల్‌లో శుక్రవారం మీజిల్స్, రు బెల్లా (ఎంఆర్)వ్యాక్సినేషన్ చేపట్టారు. వైద్య ఆరోగ్యశాఖకు సంబం ధించి కూడేరు పీహెచ్‌సీ, నగరంలోని పీపీ యూనిట్‌లో పనిచేస్తున్న సుమారు 20 మంది వ్యాక్సినేటర్లు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు మొత్తం 1700 మంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. ఏజీఎం సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ రాజశేఖర్‌లు వ్యాక్సినేషన్ ప్రక్రియ పరిశీలించారు.

ధ్యానంతోనే ఒత్తిడి దూరం

అనంతపురం కల్చరల్: ధ్యానంతోనే ఎంతటి ఒత్తిడినైనా దూరం చేసుకోగలమని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ధ్యాన సాధకులు లంకా నాగరాజు అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక గుల్జార్‌పేట్‌లోని వాసవీ భవన్‌లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ధ్యానంలోని 'ఆనంద జీవన విధానం' అనే అంశంపై అవగాహనా సదస్సు జరిగింది. ఇదే అంశంపై శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా 4 వేల సెంటర్లలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్ గురూజీ ఆనంద జీవితంపై బెంగళూరు ద్వారా ప్రత్యక్ష ప్రసారంలో గురుబోధ చేశారన్నారు. కార్యక్రమంలో గోపాకృష్ణ, మమత, రమేష్‌బాబు, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

అనంతపురం సెంట్రల్: నగరంలో పాతూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో శింగనమల మండలం జలాలపురం గ్రామానికి చెందిన చిన్నకొండన్న(60) అనే వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డారు. పనిలో భాగంగా శుక్రవారం నగరానికి వచ్చిన ఆయన పాతూరుకు వెళ్తుండగా ఆటో ఢీ కొట్టింది. కాలికి గాయం కావడంతో స్థానికులు హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'పందులను రోడ్లపై వదలొద్దు'

అనంతపురం న్యూసిటీ: పందులను జనావాసాల ప్రాంతాల్లో, రోడ్లపై వదలొద్దని కమిషనర్ పీవీవీఎస్ మూర్తి పందుల పెంపకం దార్లలను ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థలో కమిషనర్ పందుల పెం పకందారులతో సమావేశమయ్యారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని చెప్పారు. అందుకు తాము వాటిపైనే జీవనసాగిస్తున్నామని వారు తెలియజేశారు. పందుల పెంపకందా ర్ల కోసం ఎస్సీ కార్పొరేషన్ ఈడీతో మాట్లాడి రుణాలు మంజూరయ్యేలా చూస్తానని, అలాగే రేషన్‌కార్డు లేని వారెవరైనా ఉన్నారని ఆరా తీసి తహసీల్దార్‌తో మాట్లాడి కార్డులందే విధంగా చర్యలు తీసుకుంటామని సూచించారు.ఇళ్లు లేని వారికి హౌస్ ఫర్ ఆల్ స్కీం కింద కేటాయించేలా చూడాలని ఏపీపీ ఇస్పాక్‌ను ఆదేశించారు. సమావేశంలో ఎస్సీ వెల్ఫేర్ ఈడీ కొండల్‌రావు, మెప్మా పీడీ సావిత్రి, ఏసీ పగడాల కృష్ణమూర్తి, డీసీ సన్యాసిరావు, శానిటరీ సూపర్‌వైజర్ గంగిరెడ్డి పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ వీసీ పదవి బీసీలకు ఇవ్వాలి

అనంతపురం న్యూటౌన్: జేఎన్‌టీయూ వీసీ పదవిని బీసీ కులాలకు కేటాయించాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవుల చక్రధర యాదవ్ శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

ప్రజల భాగస్వామ్యం లేకుండా ఎందులోనూ పురోగతి ఉండదు. సమష్టి కృషితోనే ఆశించిన ఫలితాలు ఉంటాయి. ఇందులో భాగంగానే పాఠశాల యాజమాన్య కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ కమిటీలను ఎంపిక చేశారు. కమిటీలను సమన్వయం చేసుకుంటూ సర్వశిక్ష అభియాన్ ద్వారా ఆయా పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాల్సి ఉంది. ఇందులో భాగంగా పాఠశాలల పనితీరు, అభివృద్ధి, విద్యాభివృద్ధి తదితర అంశాలకు సంబంధించి తరచూ ఆయా పాఠశాలలను కమిటీలు తనిఖీలు చేయాల్సి అవసరం ఎంతైనా ఉంది. అయితే క్షేత్ర స్థాయిలో ఇందుకు విరుద్ధంగా జరుగుతోంది. ఏర్పాటైన పాఠశాల కమిటీలు నామమాత్రంగానే మిగిలిపోతున్నాయి. - గుమ్మఘట్ట:



పూలకుంటలో మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తున్న ఏజెన్సీ నిర్వాహకురాలు

ఉనికి కోల్పోయిన తనిఖీ

- ప్రభుత్వ పాఠశాలల్లో లోపిస్తున్న జవాబుదారీ తనం
- పనిచేయని ఎస్ఎంసీ కమిటీలు
- జిల్లా వ్యాప్తంగా ఇదేతీరు
- అవగాహన లేక పట్టుకోల్పోతున్న కమిటీలు

జిల్లాలో 2,650 ప్రాథమిక పాఠశాలల్లో 1.60 లక్షల మంది, 600 ప్రాథమికోన్నత పాఠశాలల్లో 70 వేల మంది, 610 ఉన్నత పాఠశాలల్లో 76 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరందరి ఉజ్వల భవిష్యత్తు ఆయా పాఠశాలల తనిఖీలపైనే ఆధారపడి ఉంది.

తనిఖీలు ఎలా ఉండాలంటే..

పాఠశాల అభివృద్ధికి ఎలాంటి పథకాలు ఉన్నాయి? వాటి కోసం ఎంత ఖర్చు పెట్టారు? వంటి విషయాలపై తనిఖీదారులకు ముందస్తుగానే అవగాహన ఉండాలి. అదే సమయంలో సిబ్బంది నియామకం, వారి పనితీరు, విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన, తరగతి గదుల నిర్వహణ, హాజరు శాతం పెంపు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడం తదితర విషయాలకు సంబంధించి సమగ్ర సమాచారం ఉండాలి. వీటిని ఎప్పటికప్పుడు తనిఖీల ద్వారా పర్యవేక్షిస్తూ ఉండాలి. ప్రతి నెలలో మూడో శనివారం విధిగా సమావేశం నిర్వహించాలి. పాఠశాలల అభివృద్ధికి సంబంధించి చర్చ జరగాలి. అందుకు కావాల్సిన నిధుల కోసం నివేదికలు సిద్ధం చేయాలి. ఇలాంటివి జరగడమే లేదు.

శిక్షణనే మరిచారు..

ఎస్ఎంసీలను నియమించిన ప్రభుత్వం.. అందులోని సభ్యులకు సమగ్ర శిక్షణ ఇవ్వడం విస్మరించింది. ఎస్ఎంసీల బాధ్యతలు తదితరాలపై నేటికీ సభ్యులకు పూర్తిస్థాయిలో అవగాహన లేదు. స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో జరిపామని రికార్డులు చూపారే తప్పా ప్రాథమికంగా సభ్యులకు వారి బాధ్యతలపై అవగాహన లేదు.

జిల్లాలో పరిస్థితి ఇదీ..

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో యాజమాన్య కమిటీలు ఏర్పాటయ్యాయి. ప్రతి తరగతి నుంచి ముగ్గురు విద్యార్థుల తల్లి,దండ్రులు, సంరక్షులను సభ్యులుగా ఎన్నుకుంటారు. జిల్లా వ్యాప్తంగా 3,860 పాఠశాలల్లో యాజమాన్య కమిటీలు ఏర్పాటయ్యాయి. గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపీపీ, మున్సిపల్ చైర్మెన్, మేయర్ తమ విచక్షణ మేరకు పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశాల్లో పాల్గొనాల్సి ఉంది. అయితే జిల్లా వ్యాప్తంగా ఎక్కడా ఇలాంటి సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవు.

బహుళ ప్రయోజనాలు...

ఎస్ఎంసీల పనితీరు మెరుగుపడితే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందనే అవగాహన ప్రజలు, తల్లి,దండ్రుల్లో పెరుగుతుంది. ప్రధానోపాధ్యాయులలో జవాబుదారీతనం పెరుగుతుంది. ఉపాధ్యాయుల పనితీరు మెరుగుపడుతుంది. ఇందులో భాగంగానే రెండ్రోజులు క్రితం నసన ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఏజెన్సీ గొడవ కారణంగా మధ్యాహ్న భోజనం సక్రమంగా అందని విషయంపై కమిటీ పర్యవేక్షణలో వెలుగు చూసింది. దీంతో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి మెమో జారీ చేసి పథకాన్ని పునరుద్ధరించారు. అలాగే నసనప్ప జెడ్పీ ఉన్నత పాఠశాలలోనూ నెలకొన్న సమస్యలపై ప్రధానోపాధ్యాయుడికి మెమో ఇప్పించి, పరిష్కారానికి కమిటీ చొరవ చూపింది.

పాఠశాల యాజమాన్య కమిటీలు చురుగ్గా పాల్గొనాలి



పాఠశాల యాజమాన్య కమిటీలు వారి హక్కులను ముందుగా తెలుసుకోవాలి. చురుగ్గా పాల్గొని లోపాలను గుర్తించి సరిచేయాలి. స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలో అవగాహన కూడా కల్పించాం. ఎస్ఎంసీలకు తోడు మండల విద్యాధికారుల పర్యవేక్షణ పెంచితే ఉపాధ్యాయులు వేళకు రావడంతో పాటు నాణ్యమైన విద్య అందుతుంది. ఎస్ఎంసీలకు వారి విధులపై అవహన పెంచేలా సదస్సులు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతాం. – లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాధికారి, అనంతపురం

ఆర్ట్స్ కళాశాలలో పీజీ సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

అనంతపురం ఎడ్యుకేషన్: స్థానిక ఆర్ట్స్ కళాశాలలో 2017–18 విద్యా సంవత్సరానికి మిగిలిపోయిన పీజీ కోర్సు సీట్లకు ఈ నెల 21న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.రంగస్వామి తెలిపారు. ఎమ్మెస్సీ బాటనీలో 5, జువాలజీలో 3, మైక్రో బయాలజీలో 17, జువాలజీలో 22, ఆర్గానిక్ కెమిస్ట్రీలో 8, ఫిజిక్స్‌లో 12, స్టాటిస్టిక్స్‌లో 7, ఎలక్ట్రానిక్స్‌లో 29, ఎంఏ ఇంగ్లీష్‌లో 23, తెలుగులో 10 సీట్లకు అడ్మిషన్లు ఉంటాయని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఎస్కేయూ నిర్ణయించిన ఫీజుతో సహ కుల, ఆదాయ ధ్రువీకరణపత్రాలు, టీసీ, స్టడీ, కాండక్ట్ సర్టిఫికెట్ తీసుకురావాలని సూచించారు. స్కూసెట్ ర్యాంకు ఉన్నా లేకపోయినా పర్వాలేదని వివరించారు.

ఉచిత టైలరింగ్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఎస్కేయూ:కుట్టులో ఉచిత శిక్షణకు నిరుద్యోగ మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రూడ్‌సెట్ డైరెక్టర్ పి.వెంకటరమణ తెలిపారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు పొందిన 19 నుంచి 35 సంవత్సరాలు మధ్య ఉన్న మహిళలు ఇందుకు అర్హులన్నారు. శిక్షణా కాలంలో ఉచిత వసతితో పాటు భోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 08554– 255925లో సంప్రదించాలని కోరారు.

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

అనంతపురం కల్చరల్:

ఓరియంటల్, యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలున్నట్లు జిల్లా యువజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యనిర్వహణాధికారి వెంకటేశం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రొబెషనరీ ఆఫీసర్ పోస్టులకు సెప్టెంబర్ 5 వరకు, గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్, వివిధ హోదాలలో ఉద్యోగాల కోసం సెప్టెంబర్ 28 వరకు, ఇంటిలిజెన్స్ బ్యూరోలో గ్రూప్–సీ పోస్టుకు సెప్టెంబర్ 2 లోపు దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు WWW.orientalincurance, www.uiic.co.in, www.gailonline.com, www.mha.nic.in వెబ్‌సైట్లను పరిశీలించాలన్నారు.

మంత్రి ఆదినారాయణరెడ్డి బర్తరఫ్‌కు డిమాండ్

కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా



ధర్నాలో పాల్గొన్న దళితులు

అనంతపురం అర్బన్: దళితులపై అవమానకర వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని తక్షణం మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ప్రభుత్వాన్ని ఎమ్మార్పీఎస్ నేతల డిమాండ్ చేశారు. ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో పలువురు మాట్లాడుతూ.. ఒక పార్టీ తరఫున గెలిచి మరో పార్టీ కండువా కప్పుకుని మంత్రి అయ్యేటువంటి రాజకీయ వ్యభిచారం దళితులకు తెలియదని అన్నారు. దళిత, గిరిజనుల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి ఆదినారాయణరెడ్డిది ఒకే భావజాలమని విమర్శించారు. కేవలం అగ్రకుల దురహంకార భావజాలంతో మంత్రి మాట్లాడితే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రికి రాజకీయ నైతిక విలువలుంటే తక్షణం ఆదినారాయణరెడ్డిని మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిన్నపెద్దన్న, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నేఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

లాస్ట్ వార్నింగ్!

- గృహ నిర్మాణ శాఖ పనితీరుపై జేసీ అసహనం
- పద్ధతులు మార్చుకోవాలంటూ అధికారులకు చురక
- నిర్లక్ష్యం వీడకుంటే ఇంటికెళతారంటూ హెచ్చరిక
- పేదల సొంతింటి కలను సాకారం చేయాలని హితవు



సమీక్షలో మాట్లాడుతున్న జేసీ ఖాజామొహిద్దీన్

అనంతపురం సిటీ: నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాల్సిన బాధ్యతను ఆ శాఖ అధికారులు, సిబ్బంది మరిచారు. గృహాల మంజూరు, నిర్మాణాల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటోంది. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదంటూ జాయింట్ కలెక్టర్ ఖాజామొహిద్దీన్ అసహనం వ్యక్తం చేశారు. గృహ నిర్మాణశాఖ ఇఇలు, డిప్యూటీ డీఈలు, ఏఇలతో ఎన్టీఆర్ గృహ నిర్మాణాలపై స్థానిక జెడ్పీ సమావేశ మందిరంలో ఆయన శుక్రవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆ శాఖ అధికారుల పనితీరును తీవ్రంగా తప్పుబట్టారు. సహనాన్ని పరీక్షిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిక చేశారు. తక్షణం అర్హులైన లబ్ధిదారులకు పక్కా గృహాలు అందించాలన్నారు.

ఆఖరి స్థానంలో 'అనంత' :

గృహ నిర్మాణాల్లో అనంతపురం జిల్లా చాలా వెనుక బడి ఉందని జేసీ స్పష్టం చేశారు. గ్రామీణ గృహ నిర్మాణ శాఖా మంత్రి సొంత జిల్లాలో ఇంతటి దుస్థితి ఉందని పత్రికల్లో కథనాలు వస్తున్నాయన్నారు. ఇందుకు అధికారులే కారకులవుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణం పథకం కింద ఆయా నియోజకవర్గాల్లో నిర్దేశించిన మేరకు పునాదులు వేయించాలని సూచించారు. 2017–19 వరకు జిల్లాకు 29,500 గృహాలు కేటాయించినట్లు వివరించారు. ఈ నెల 31 లోపు కేటాయింపులన్నీ వంద శాతం పూర్తి కావాలని ఆదేశించారు. సమీక్షలో గృహ నిర్మాణ శాఖ సి.వి.ప్రసాద్, పెనుకొండ ఇఇ చంద్రమౌళి రెడ్డి, ధర్మవరం ఇఇ శేషుబాబుతో పాటు ఆయా డీఇలు, ఏఇలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా తపాల సిబ్బందిని గుర్తించాలి

అనంతపురం రూరల్: గ్రామీణ తపాల సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, రాయలసీమ సబ్ కమిటీ సభ్యుడు జి.ఓబులు డిమాండ్ చేశారు. తపాల ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు శుక్రవారం వారు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపాలశాఖలో అతితక్కువ వేతనానికి పని చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణులకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నా సిబ్బందికి సరైన గుర్తింపు లేదన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం గ్రామీణ తపాల ఉద్యోగుల స్థితిగతులపై క్షేత్ర స్థాయి పరిశీలన కోసం వేసిన కమలేష్ కమిటీ నివేదికను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ కార్యదర్శి జగదీష్ మాట్లాడుతూ తపాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను విచ్చిన్నం చేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు. అందులో భాగంగానే కార్పొరేట్ సంస్థలను పోత్సహిస్తోందన్నారు. తపాల సిబ్బందికి మెరుగైన వేతనం అందించడంతోపాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను కల్పించాలన్నారు. కార్యక్రమంలో తపాల ఉద్యోగ సంఘం నాయకులు కృష్ణయ్య యాదవ్, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, నాగేశ్వర్, వెంకటస్వామి, ఓబిరెడ్డి, రామాంజినేయులు, వేణుగోపాల్, సూర్యనారాయణరెడ్డి, కృష్ణమూర్తితోపాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

అవి నీ(తి)టి సరఫరా

- అక్రమ కొళాయిల పన్ను సైతం హాంఫట్
- డిపాజిట్ రూపంలో వచ్చిన రూ. 1.80 కోట్లు స్వాహా!



కదిరి రక్షిత మంచినీటి పథకం

కదిరి: పట్టణ మున్సిపాలిటీలో అవినీ(టి)తి సరఫరా అవుతోంది.'ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు ' అన్న సామెత ఇద్దరు ఉద్యోగులకు బాగా సరిపోతుంది. పట్టణంలో ఎవరైనా తమ ఇంటికి కొళాయి కనెక్షన్ తీసుకోవాలంటే అధికారికంగా రూ.వేలుతో పాటు రోడ్ కటింగ్ కోసం మరో రూ.300 అదనంగా దండుకుంటున్నారు. డిపాజిట్ రూపంలో వచ్చిన రూ.1.80 కోట్లు స్వాహా చేశారు.

పట్టణంలో సక్రమంగా కొళాయి కనెక్షన్ తీసుకున్న వారు కేవలం 2,230 మంది మాత్రమే ఉన్నారు. వీరు ప్రతినెలా రూ.100 చొప్పున నీటి పన్ను చెల్లిస్తున్నారు. అయితే నీటి విభాగంలో పనిచేసే ఇరువురు ఉద్యోగులకు రూ.3 వేలు ముట్టజెప్పి కొందరు అక్రమ కొళాయి కనెక్షన్లు తీసుకున్నారు. ఇలాంటి వారు పట్టణంలో 6 వేల మంది దాకా ఉన్నారు. అక్రమ కొళాయి కనెక్షన్ల ద్వారా డిపాజిట్ రూపేణా ఆ ఇద్దరి జేబులోకి అక్షరాలా రూ.1.80 కోట్లు వెళ్లింది.

పన్ను రశీదులు ఇవ్వరు :

అక్రమంగా కొలాయి కనెక్షన్ తీసుకున్న వారు ప్రతినెలా వారి చేతికి నీటి పన్ను కూడా చెల్లిస్తున్నారని తెలుస్తోంది.

డిపాజిట్‌కు గాని, ప్రతినెలా చెల్లించే పన్ను డబ్బుకు గాని రసీదులు ఇవ్వలేదు. అక్రమ కొళాయి కనెక్షన్‌ల ద్వారా ప్రతినెలా రూ6 లక్షలు నీటి పన్ను కూడా వారి జేబులోకే వెళ్తోంది. అంటే ఏడాదికి రూ.72 లక్షలు నీటి పన్ను స్వాహా అవుతోంది. అసలే కదిరి మున్సిపాలిటీ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. మున్సిపాలిటీ కరెంటు బిల్లు బకాయి సకాలంలో చెల్లించనందుకు ట్రాన్స్‌కో అధికారులు పలుమార్లు మున్సిపల్ కార్యాలయంతో పాటు పట్టణంలోని వీధి దీపాలకు కూడా కరెంట్ కట్‌చేసిన సందర్భాలు కోకొల్లలు.

ఆ ఇళ్లకు నిత్యం మంచినీటి సరఫరా :

పార్నపల్లిలోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నీటిమట్టం పూర్తిగా అడుగంటి పోవడంతో ఇళ్లకు ఇప్పుడు వారానికో సారి మాత్రమే నీరు సరఫరా అవుతోంది. అదీ కూడా కేవలం ఒక గంట మాత్రమే మంచినీరు సరఫరా అవుతోంది. అయితే అక్రమంగా కొళాయి కనెక్షన్ తీసుకున్న వారిలో కొన్ని ఇళ్లకు మాత్రం పట్టణంలో ఏ వీధికి మంచినీరు సరఫరా చేసినా ఆ ఇళ్లకు నీరు సరఫరా అవుతోందట. తాము ప్రతినెలా రూ.200 చెల్లిస్తున్నామని, తమకు డైరెక్ట్ లైన్ ద్వారా మంచినీరు సరఫరా అవుతుందని కొందరు బహిరంగంగా చెప్తున్నారు. ఆ ఇళ్లలో స్నానానికి, దుస్తులు ఉతకడానికి, మరుగుదొడ్లలోనూ మంచినీటినే వాడుతున్నారు.

బయటపడింది ఇలా..:

అక్రమంగా కొళాయి కనెక్షన్ తీసుకున్న ఓ వ్యక్తి ఇటీవల మున్సిపల్ కార్యాలయానికొచ్చి ఇంటిపన్ను చెల్లించాలని చెప్పాడు. 'మీకు కొళాయి కనెక్షన్ లేదే' అంటూ అక్కడున్న సిబ్బంది చెప్పడంతో ఆయన ముక్కున వేలేసుకున్నారట. తాను ప్రతినెలా సదరు సిబ్బందికి బిల్లు చెల్లిస్తున్నానని ఆ వ్యక్తి చెప్పడంతో 'అలా చెల్లించినట్లు రసీదులేమైనా ఉన్నాయా' అని మున్సిపల్ అధికారులు ప్రశ్నించారు. తన దగ్గర డిపాజిట్‌కు గానీనెలనెలా చెల్లించిన పన్నుకు గాని రసీదులు లేవని చెప్పడంతో 'నీ ఖర్మ' అంటూ చెప్పి అతన్ని అక్కడి నుంచి పంపించేశారు. ఈ విషయం మున్సిపల్ కార్యాలయంలో అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. కానీ ఆ ఇద్దరు ఉద్యోగులకు అధికార పార్టీ అండదండలు పుష్కలంగా ఉండటంతో వారి నీళ్ల వ్యాపారం మూడు కొళాయిలు..ఆరు కాసులు అన్న చందంగా కొనసాగుతోందని తోటి సిబ్బందే అంటున్నారు.



విచారించి చర్యలు తీసుకుంటాం

నీటి పన్ను వందశాతం వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అక్రమ కొళాయి కనెక్షన్ల విషయం నా దృష్టికి రాలేదు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ప్రతి వార్డులో ఇంటింటికీ వెళ్లి అక్రమ కొళాయి కనెక్షన్ల భాగోతాన్ని బయటపెడతాం. నిజమని తేలితే బాధ్యులైన వారిపై తగు చర్యలు తీసుకుంటాం. కొలాయి కనెక్షన్ ఉన్న ప్రతి ఒక్కరూ మున్సిపల్ కార్యాలయానికి నేరుగా వచ్చి బిల్లు చెల్లించి, ఆన్‌లైన్ రసీదు పొందొచ్చు.

– మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్

బాల్యవివాహాలను అరికట్టాలి

- అధికారులకు కలెక్టర్ వీరపాండియన్ ఆదేశం



పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టర్ వీరపాండియన్, ఎస్పీ అశోక్‌కుమార్, జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ సెక్రటరీ కమలాకర్‌రెడ్డి తదితరులు

అనంతపురం టౌన్: బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని కలెక్టర్ వీరపాండియన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం డ్వామా మీటింగ్ హాల్‌లో బాల్య వివాహాల నిరోధంపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యంగ్ లైఫ్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేలో బాల్య వివాహాల విషయంలో కృష్ణా జిల్లా తర్వాత మన జిల్లా ఉండడం ఆందోళనకరమన్నారు. బాల్య వివాహాల నిరోధానికి సంబంధించి 442 కేసులు నమోదు చేసి అగ్రస్థానంలో ఉన్నా ఇది సంతోషించాల్సిన విషయం కాదన్నారు.ఐసీడీఎస్, రెవెన్యూ, పోలీస్, విద్యాశాఖతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ విషయంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పర్యవేక్షణ ఉంచాలన్నారు. అన్ని శాఖలతో కలిసి వర్క్‌షాప్ నిర్వహించాలని ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో అవగాహన సదస్సులు చేపట్టాలన్నారు. పాఠశాలల్లో పిల్లల మధ్య కూడా చర్చ జరిగేలా చూడాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే 1098, 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో వెనుకబాటుతనం, ఆర్థిక పరిస్థితులు, అవగాహన లేమితో బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు. దీన్ని సామాజిక రుగ్మతగా భావించి సమాచారం అందజేయాలన్నారు. జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ సెక్రటరీ కమలాకర్‌రెడ్డి మాట్లాడుతూ కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాల్లో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు చెప్పారు. ముందుగా బాల్య వివాహాలు నిరోధించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ తర్వాత వాటిని రద్దు చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. బాల్య వివాహాలకు బాధ్యులైన వారంతా శిక్షార్హులన్నారు. రెండేళ్ల జైలు, దాదాపు రూ.లక్ష జరిమానా లేదా రెండు కలిపి శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. అంతకుముందు ఆర్థిక సామాజిక అధ్యయన సంస్థ ఫ్యాకల్టీ డాక్టర్ పృథ్వీకర్‌రెడ్డి యంగ్ లైఫ్ సంస్థ సర్వే ఫలితాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో వివరించారు. జేసీ–2 ఖాజా మొహిద్దీన్, ఐసీడీఎస్ ఇన్‌చార్జ్ పీడీ/ కూడేరు సీడీపీఓ శ్యామల, డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు, ఎస్ఎస్ఏ పీఓ సుబ్రమణ్యం, డీపీఓ సుధాకర్‌రెడ్డి, డీసీపీఓ సుబ్రమణ్యం, పోలీస్, రెవెన్యూ, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుపై దృష్టి పెట్టండి

- పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ జి.సోమశేఖరన్ ఆదేశం

అనంతపురం అగ్రికల్చర్: వర్షాలు పడుతున్నందున ఊరూరా పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలని పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ డాక్టర్ జి.సోమశేఖరన్ ఆదేశించారు. శుక్రవారం ఆయన గుంటూరు నుంచి జిల్లా అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాకు 5 వేల ఎకరాల్లో ఈ కార్యక్రమం చేపట్టాలని లక్ష్యం ఉందని, సాధ్యమైనంత త్వరగా గ్రాసం పెంపకం చేయించాలన్నారు. ఇందులో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా రైతుల నుంచి అగ్రిమెంట్లు తీసుకొని పక్కా డాక్యుమెంటేషన్‌తో ముందుకు పోవాలన్నారు. రైతులకు దశల వారీగా లీజు మొత్తం, ఉపాధి అనుసంధానంతో ప్రయోజనం చేకూర్చుతామన్నారు. పండిన గడ్డి కిలో రూ.1 ప్రకారం గ్రామంలోని తోటి రైతులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 5 వేల ఎకరాలకు సంబంధించి రైతులను గుర్తించి ఆన్‌లైన్‌లో డాక్యుమెంటేషన్ చేశామని, వర్షాలు పడుతున్నందున శుక్రవారం కూడేరులో పథకం అమలు ప్రారంభించినట్లు జేడీ డాక్టర్ బి.సన్యాసిరావు తెలిపారు. ఈ మేరకు 500 ఎకరాల్లో తక్షణం చేపట్టేందుకు కలెక్టర్ ఆమోదముద్ర వేశారన్నారు. అలాగే సైలేజ్‌బేల్స్, దాణామృతం అవసరమైన రైతుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. సైలేజ్ బేల్స్‌కు డిమాండ్ ఉండటంతో జిల్లాకు కేటాయింపులు చేయాలని కోరారు.

'డైట్'ను సద్వినియోగం చేసుకోండి

జాయింట్ కలెక్టర్ రమామణి

గుంతకల్లు: ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు (ఇన్‌పేషెంట్ల)ప్రభుత్వం డైట్ పథకం కింద అందిస్తున్న భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ రమామాణి సూచించారు. శుక్రవారం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఉచిత భోజన పథకాన్ని జేసీ ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జాయింట్ కలెక్టర్ రమామణి, ఆర్డీఓ మలోల, డీసీఎస్ఎహెచ్ రమేష్‌నాథ్, ఏడీఎంహెచ్ఓ హరిప్రసాద్ తదితరులు హాజరయ్యారు. జాయింట్ కలెక్టర్ రమామణి మాట్లాడుతూ గుంతకల్లు ప్రభుత్వాస్పత్రిలో గత కొన్నేళ్లుగా నిలిచిపోయిన డైట్‌ను తిరిగి ప్రారంభించడానికి వైద్యులు కృషి చేశారన్నారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రావు, సూపరింటెండెంట్ కమలమ్మ, వైద్యులు గంగన్న, మల్లికార్జునరెడ్డి, గుంతకల్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కోడెల అపర్ణ, వైస్ చైర్మన్ ఆర్.శ్రీనాథ్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ సత్యనారయణగౌడ్, తహసీల్దార్ హరిప్రసాద్, కౌన్సిలర్లు జి.లక్ష్మీనారాయణ,యాస్మిన్ పాల్గొన్నారు.



రోగులకు భోజనం వడ్డిస్తున్న జాయింట్ కలెక్టర్ రమామణి

ఉపాధి పనుల రికార్డులు సిద్ధం చేసుకోండి

అనంతపురం టౌన్: జిల్లాలో ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించి రికార్డులు సిద్ధం చేసుకోవాలని డ్వామా పీడీ నాగభూషణం సూచించారు. శుక్రవారం సాయంత్రం కార్యాలయ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 21 గానీ ఆ తర్వాత గానీ కేంద్రం బృందం జిల్లా పర్యటన చేయనున్న నేపథ్యంలో రికార్డుల నిర్వహణపై సూచనలు చేశారు. పనుల వారీగా వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

ఆర్ట్స్ కళాశాలలో ఎన్‌సీసీ కేడెట్ల ఎంపిక



ఎంపిక పరీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం ఎడ్యుకేషన్: ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ యూనిట్‌లో ప్రవేశాలకు 28వ ఆంధ్ర బెటాలియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపిక నిర్వహించారు. డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల్లో 800 మంది పాల్గొన్నారు. సులేదార్ శక్తి గురుంగ్, ఎం.రమణమూర్తి ఆధ్వర్యంలో స్క్రీనింగ్ టెస్ట్, శరీరదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 90 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారిని ఎన్‌సీసీ కేడెట్లుగా ప్రకటించారు. కళాశాల ప్రిన్సిపల్ రంగస్వామి, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ జి.రంగనాథ్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వై.శివచంద్ర, ఎన్ఎస్ఎస్ పీఓ శ్రీధర్ పాల్గొన్నారు.

అనంతపురం | శనివారం | ఆగస్టు | 19 | 2017

బాగా చదువుకోవాలి...మంచి ఉద్యోగం సంపాదించాలి.....బాల్యంలో అతని లక్ష్యమిది. కానీ కుటుంబ పరిస్థితులు అడ్డుగా నిలిచాయి. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి. ఫలితంగా 5వ తరగతి పూర్తకాగానే తండ్రే చదువు మాన్పించాడు. ఏం చేయాలో తెలియని స్థితిలో కూలి పనులకు సిద్ధమయ్యాడు. విషయం తెలుసుకున్న ఆ ఊర్లోని స్కూల్ ప్రధానోపాధ్యాయుడు చొరవ తీసుకుని ఆ చిన్నారిని మళ్లీ బడిబాట పట్టించాడు. ఆర్థిక సమస్యల సుడిగుండాన్ని అధిగమించాలంటే చదువు ఒక్కటే మార్గమని భావించిన ఆ విద్యార్థి కూడా కసితో చదువుకున్నాడు. మంచిస్థాయికి ఎదిగాడు. ఈరోజు వివిధ తరగతుల పిల్లలు చదువుకునే అనేక పాఠ్యాంశాలు, టీచర్లు సులభంగా బోధించేందుకు అవసరమయ్యే అనేక మాడ్యూల్స్ రూపకర్తగా ఎదిగాడు. ఆయనే సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి కాటాబత్తిన సుబ్రమణ్యం.



జీవితమే పాఠం

- ఆర్థిక సమస్యలతో ఆగిన చదువు
- గురువు ప్రోద్బలంతో మళ్లీ బడిబాట
- లక్ష్యాన్ని చేరుకున్న కాటాబత్తిన సుబ్రమణ్యం
- టీచర్ల శిక్షణ మాడ్యూల్స్ రూపకర్తగా ఎదిగిన ఎస్ఎస్ఏ పీఓ

సక్సెస్ స్టోరీ

అనంతపురం ఎడ్యుకేషన్:

వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలోని కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాండురంగయ్య, సుబ్బలక్ష్మమ్మ దంపతులకు ఆరుగురు సంతానం. వీరిలో నాల్గో సంతానం సుబ్రమణ్యం. ఈయనకు ముగ్గురు అక్కలు, ఒక చెల్లెలు, తమ్ముడు ఉన్నారు. చేనేత కులానికి చెందిన తండ్రి పాండురంగయ్య కులవృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. అయితే ఒక్కడే ఇంత కుటుంబాన్ని పోషించడం భారంగా మారడంతో తన బిడ్డలను పాఠశాలకు పంపించేందుకు ఆసక్తి చూపలేకపోయారు. ఈ క్రమంలోనే 5వ తరగతి పూర్తిచేసిన సుబ్రమణ్యంను బడి మాన్పించాడు.



భార్య, కూతురు, కుమారుడితో సుబ్రమణ్యం

వెన్నుతట్టి ప్రోత్సహించిన గురువు

తండ్రి నిర్ణయంతో సుబ్రమణ్యం చదువుకు ఫుల్‌స్టాప్ పడింది. విషయం తెలుసుకున్న స్కూల్ ప్రధానోపాధ్యాయుడు జోడలగల కృష్ణయ్య వెన్నుతట్టి ప్రోత్సహించాడు. ఆయన చొరవతోనే సుబ్రమణ్యం 6వ తరగతిలో చేరాడు. ఇంటర్మీడియెట్ వరకు మాధవరంలోనే చదువుకున్నాడు. తర్వాత రాయచోటిలో ప్రభుత్వ టీటీఐలో ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేశారు. ఆ తర్వాత చదువంతా దూరవిద్య విధానంలోనే సాగింది. గణితం, ఆర్ట్స్‌లలో రెండు డిగ్రీలు.. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ (గణితం), ఎంఏ (ఎకనామిక్స్) పూర్తి చేశారు. అలాగే ఎంఈడీ, ఎంఫిల్‌తో పాటు ద్రవిడియన్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తి చేశారు.

స్పెషల్ టీచరుగా ఉద్యోగంలో చేరి...

సుబ్రమణ్యం తన 21 ఏటలో రూ. 398 జీతంతో స్పెషల్ టీచరుగా ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టాడు. తర్వాత 1989లో రెగ్యులర్ ఎస్జీటీగా, 1996లో స్కూల్ అసిస్టెంట్‌గా, 2001లో డైట్ అధ్యాపకుడిగా పదోన్నతులు పొందారు. ఏపీపీఈపీ మొదలుకుని నేటీ ఎల్ఈపీ వరకు అనేక విద్యా కార్యక్రమాల్లో రీసోర్స్‌పర్సన్‌గా, రాష్ట్ర పరిశీలకులుగా, పాఠ్య పుస్తక రచయితగా, ఉపాధ్యాయ శిక్షణకు కావాల్సిన మాడ్యూల్స్ రూపకర్తగా సేవలందించారు. దాదాపు 150కి పైగా మాడ్యూల్స్‌ను సుబ్రమణ్యం రూపొందించారు. ఎన్‌సీఎఫ్–2005 (జాతీయ విద్యా ప్రణాళిక చట్రం) ఆధారంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన ఏపీఎస్‌సీఎఫ్–2011 ఆధారపత్రాల రూపకల్పనలో పాలుపంచుకున్నారు. రాష్ట్రస్థాయిలో ఎస్ఆర్‌జీలకు శిక్షణలు ఇచ్చేందుకు సోషల్‌స్టడీస్ టీం లీడరుగా పని చేశారు. దాదాపు 300 పైచిలుకు శిక్షణలు కూడా ఇచ్చాడు. 6–9 తరగతుల తెలుగు, ఇంగ్లిష్ మీడియం సోషల్ పాఠ్యపుస్తకాల రచయితగా, సిలబస్ రూపకర్తగా తన బాధ్యతను సమర్థంగా నిర్వర్తించారు.

పిల్లలిద్దరూ చదువరులే

సుబ్రమణ్యం భార్య శ్రీదేవి గృహిణి, వీరికి కూతురు సాయి మౌనిశ్రీ, కుమారుడు సాయి జశ్వంత్ సంతానం. కూతురు ఎంటెక్ చివరి సంవత్సరం చదువుతుండగా.. కుమారుడు సీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు.



అప్పటి విద్యాశాఖ మంత్రి శైలజనాథ్‌తో ప్రశంసాపత్రం అందుకుంటూ..

చదువుతోనే భవిత

ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు ఇలాంటివన్నీ తాత్కాలిమే. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదువుకుంటే కచ్చితంగా ప్రతి ఒక్కరికీ మంచి భవిష్యత్ ఉంటుంది. ఆర్థిక ఇబ్బందులతో నేను బడి మానేసి ఉంటే.. నా పరిస్థితి మరోలా ఉండేది. నా గురువు బోడలగల కృష్ణయ్య ప్రోద్భలంతోనే బడిబాట పట్టాను. ఆర్థిక ఇబ్బందులు అధిగమించాలంటే మంచి ఉద్యోగం సాధించాలని మనసులో నాటుకుపోయింది. దీంతో బాగా చదువుకుని ఉద్యోగం సాధించాను.

– సుబ్రమణ్యం, పీఓ, ఎస్ఎస్ఏ

నిరంతర తపన

మారుతున్న కాలానుగుణంగా ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేసేందుకు సుబ్రమణ్యం కృషి చేశారు. నూతన పాఠ్యప్రణాళిక తయారీలోనూ కీలకంగా పని చేశారు. అలాగే ఎన్‌సీఈఆర్టీ, ఎన్‌యూఈపీఏ, ఆర్ఐఈ, సీసీఆర్‌టీ వంటి జాతీయ సంస్థల్లో శిక్షణలు పొందారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విద్యాశాఖ పనితీరును తెలుసుకునే క్రమంలో మహరాష్ట్ర, కర్ణాటక, కేరళ, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటించారు.



ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తూ...



ఇందిరమ్మ కాలనీలో నీటి కోసం ఇలా బారులు తీరిన బిందెలు

మెట్టు దిగిన ఎమ్మెల్సీ

హామీలన్నీ

గ్రామం: బేలోడు, నియోజకవర్గం: రాయదుర్గం
జనాభా: 2,100 ఓటర్లు: 1,320
దత్తత తీసుకున్నది: తాజా మాజీ ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి

అనంతపురానికి చెందిన హిమప్రియ 2013లో అనంతపురం క్లబ్‌లో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంపులో చేరి సరదాగా టేబుల్ టెన్నిస్ (టీటీ) ఆడేది. అయితే రానురాను టీటీపై మక్కువ పెంచుకున్న ఆ చిన్నారి... కోచ్ రాజశేఖర్‌రెడ్డి సాయంతో తన ప్రతిభకు పదను పెట్టుకుంది. 2014లో జరిగిన మినీ క్యాడెట్ విభాగంలో 4 ర్యాంకింగ్ టోర్నీల్లో మూడింట్లో విజేతగా నిలిచింది. ఆతర్వాత 2015లో జరిగిన క్యాడెట్ విభాగంలో 4 ర్యాంకింగ్ టోర్నీలో పాల్గొంటే వాటిలో రెండిట్లో విజేతగా నిలిచింది. ఒక టోర్నీలో రన్నరప్‌గా నిలిచింది. మరో టోర్నీలో సెమీస్‌కు చేరి వెనుదిరిగింది.

నాలుగు టోర్నీల్లోనూ విజేత..

- ఈ ఏడాదిలో నిర్వహించిన నాలుగు టోర్నీల్లోనూ మొదటి స్థానంలో నిలిచి సబ్–జూనియర్ విభాగంలో రాష్ట్రంలోనే నంబర్ వన్ ర్యాంకింగ్‌ను దక్కించుకుంది. ఇక సెప్టెంబర్‌లో అనంతలోనే నిర్వహించనున్న స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో రాణించి తన స్థానాన్ని నిలుపుకోవాలని కృషి చేస్తోంది.

జాతీయస్థాయిలోనూ సత్తా

- హిమప్రియ ఐదుసార్లు జాతీయస్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించింది. వాటిలో క్యాడెట్ విభాగంలో రాజమండ్రిలోనూ, కొలకత్తాలోనూ పాల్గొంది.
- సెంట్రల్ బోర్డ్ స్కూల్ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) జాతీయస్థాయి టోర్నీలో పాఠశాల నుంచి ప్రాతినిధ్యం వహించింది.
- అండర్–14 విభాగంలో స్కూల్ గేమ్స్‌లోనూ, అంతర్ పాఠశాలల టోర్నీలోనూ జా[...] వహించింది.

కుటుంబ నేపథ్యం

హిమప్రియ తండ్రి మాధ[...] ఉపాధ్యాయుడు, తల్లి [...] గృహిణి. సోదరి భవ్యప్రియ [...] హిమప్రియలాగే టేబుల్ [...] క్రీడాకారిణి. మినీ క్యాడెట్ [...] టోర్నీలో విన్నర్‌గా నిలి[...] అంతర్ పాఠశాలల టోర్నీలో [...] ర్–12 విభాగంలో విన[...] నిలిచింది. హిమప్రియ ప్రస[...] గార్లదిన్నె శివారులోని అక్షర[...] శాలలో తొమ్మిదో తరగతి చ[...] తోంది. క్రీడలతోపాటు చ[...] లోను తన సత్తా చాటుతోంది[...]

టేబుల్‌టెన్నిస్‌లో ప్రాక్టీస్[...]



దత్తత గ్రామం



బేలోడు....
గుమ్మఘట్ట మండంలోని ఓ గ్రామం.
మౌలిక వసతులకు నోచుకోని ఓ పల్లె. కనీస సౌకర్యాలకు కూడా లేకపోవడంతో ఇక్కడి వారంతా సమస్యలతోనే సహజీవనం చేసేవారు. అయితే మూడేళ్ల క్రితం అప్పటి ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి ఈ పల్లెను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. దీంతో జనమంతా తమ గ్రామంలో మౌలిక సౌకర్యాలు మెరుగుపడుతాయని, ఊరు రూపరేఖలే మారిపోతాయని సంబరపడ్డారు. అయితే మూడేళ్లయినా గ్రామంలో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదు. ఈలోపు పదవీకాలం పూర్తవడంతో మెట్టు మాజీ కాగా...ఆయన ఇచ్చిన హామీలన్నీ గాలిలో కలిసిపోయాయి.
- గుమ్మఘట్ట:

...గోవింద

- బేలోడు.. సమస్యలు బోలెడు
- మెట్టు .. ఒక్క హామీ తీర్చింటే ఒట్టు..!
- కనిపించని డ్రైనేజీలు
- అధ్వానంగా రోడ్లు
- ఇబ్బందుల్లో గ్రామీణులు

చెవిలో పూలు పెట్టారు



ప్రజల చెవిలో పువ్వులు పెట్టడం ఈ ప్రభుత్వానికి అలువాటే. ఎమ్మెల్సీ గోవిందరెడ్డి గ్రామాన్ని దత్తత తీసుకున్నా...ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పనీ చేయలేదు. దత్తత తీసుకున్న కొత్తలో మంత్రులు, జిల్లా అధికారులతో కొద్ది రోజులు హడావిడి చేయడం చూసి.. మా గ్రామ రూపు రేఖలు మారిపోతాయని భ్రమించాం. హామీల్లో ఒక్కంటంటే ఒక్కటీ ఆయన నెరవేర్చలేకపోయారు.

– జయరామిరెడ్డి, స్థానికుడు

ఎలాంటి అభివృద్ధి లేదు



ఇందిరమ్మ కాలనీలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. పేరుకే దత్తత గ్రామం కానీ...మచ్చుకైనా అభివృద్ధి కనిపించడం లేదు. గోవిందరెడ్డి చెప్పిన మాటలు నమ్మిన ప్రజలు ఇపుడు మమ్మల్ని నిలదీస్తున్నారు. సమాధానం చెప్పలేక పోతున్నాం. మంత్రిగారైనా బేలోడు సమస్యలు తీర్చాలి.

– బోయ రామాంజినేయులు, వార్డు సభ్యుడు, బేలోడు

ఇల్లు..పొలం కొన్నా.. గ్రామ సమస్యలు తీర్చలేదు

బోలోడు గ్రామం సమీపంలోనే బీటీ ప్రాజెక్టు ఉంది. ఎప్పటికైనా ఈ ప్రాంతంలోని భూములకు మంచి ధర లభిస్తుందన్న ఉద్దేశంతో ఈ గ్రామంలో ఇల్లు కట్టి...పొలాలు కొనుగోలు చేసిన మెట్టు గోవిందరెడ్డి..గ్రామంలోని సమస్యలు మాత్రం పూర్తిగా విస్మరించారు. ప్రతి ఇంటికీ మొక్కలు పెంచి తీరుతామన్న ఆయన హామీ కార్యరూపం దాల్చలేదు. ఇక మరుగుదొడ్ల నిర్మాణ బాధ్యతను ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థకు అప్పజెప్పి చేతులు దులుపుకున్నారు. గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు ఊసే లేకుండా పోయింది. ఇప్పటికీ గ్రామంలోని చాలా మంది పింఛన్లు అందడం లేదు. ఇక సీసీ రోడ్లు లేకపోవడంతో వర్షాకాలం జనం బురదగుంటగా మారిన రోడ్లపైనే నడవాల్సి వస్తోంది. డ్రైనేజీల నిర్మాణం చేపట్టకపోవడంతో మురుగునీరంతా రోడ్లపైనే ప్రవహిస్తోంది.

ఇందిరమ్మ కాలనీలో సౌకర్యాలు అధ్వానం

గ్రామం చివరలో ఉన్న ఇందిరమ్మ కాలనీలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. మెట్టు గోవిందరెడ్డి పొలానికి వెళ్లాలంటే నిత్యం ఈ కాలనీ దాటుకునే వెళ్లాలి. అయితే కాలనీలో నెలకొన్న సమస్యలను ఆయన ఏనాడు పట్టించుకోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుక్కెడు తాగునీరు దొరక్క ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎస్సీ కాలనీకి ఎక్కిళ్లు..

గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య తీవ్రతరమైంది. గ్రామంలో రెండు తాగునీటి పథకాలు ఉన్నా... ఆశించిన స్థాయిలో నీరు రాకపోవడంతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీకి శాశ్వత తాగునీటి సమస్య తీరుస్తామన్న పాలకుల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి.

అభివృద్ధికి సహకరిస్తాం

బేలోడును అభివృద్ధి చేయాలని మెట్టు గోవిందరెడ్డి ధృడ సంకల్పంతో ఉన్నారు. ఆయన కోరిక నేరవేర్చేందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తామం

- **బేలోడును మెట్టుగోవింద రెడ్డి దత్తత తీసుకున్న సమయంలో అప్పటి ప్రభుత్వ చీఫ్‌విప్, ప్రస్తుత గ్రామీణ గృహ నిర్మాణశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు ఇచ్చిన హామీ ఇది.**



దత్తత తీసుకున్న రోజు మంత్రి, తోటి ప్రజాప్రతినిధులతో కలసి మొక్కలు నాటుతున్న మెట్టు గోవిందరెడ్డి



అర్ధంతరంగా ఆగిన మరుగుదొడ్డి నిర్మాణం

దత్తత సమయంలో ఎమ్మెల్సీ ఇచ్చిన హామీలు

- **ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి ఏర్పాటుతో పాటు రెండు మొక్కలు పెంచి తీరుతాం.**
- **గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి చూపుతాం**
- **అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయిస్తా**
- **గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తాం.**

...తీయ విభాగంలో ప్రాతినిధ్యం

...వరెడ్డి ...అనిత ...కూడా ...టెన్నిస్ ...రాష్ట్ర ...దింది. ...అండ ...ర్నర్‌గా ...స్తుతం ...పాఠ ...దువు ...దువు ...



దేశం తరఫున ఆడాలి

ప్రస్తుతం నా దృష్టంతా అనంతలో జరిగే స్టేట్ చాంపియన్‌షిప్‌పైనే ఉంది. భవిష్యత్తులో భారత్ తరఫున టేబుల్ టెన్నిస్ ఆడలాన్నదే నా లక్ష్యం. ఆ దిశగా కృషి చేస్తున్నాను. నా విజయంలో కోచ్, తల్లిదండ్రుల పాత్ర మరువలేనిది. నా ఆటతీరును మరింత మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నిస్తున్నా.

- హిమప్రియ

...చేస్తున్న హిమప్రియ



టీటీ రాకెట్ .. హిమప్రియ


- ఏడాదిలోనే మూడు విజయాలు
- సబ్-జూనియర్ స్థాయిలో స్టేట్ నంబర్-1 ర్యాంకు
- అనతి కాలంలోనే పేరుతెచ్చుకున్న అనంత చిన్నారి



వేసవి సెలవుల్లో సరదాగా టేబుల్ టెన్నిస్ బ్యాట్ పట్టిన ఆ అమ్మాయి...ఏడాది తిరిగే కల్లా విజయాలకు చిరునామాగా మారింది. ప్రస్తుతం సబ్ జూనియర్ స్థాయిలో రాష్ట్రంలోనే మొదటి ర్యాంకులో కొనసాగుతోంది. తల్లిదండ్రుల ప్రోత్సాహం...కోచ్‌ల సహకారంతో ప్రతి టోర్నీలోనూ విజేతగా నిలుస్తోంది. దేశం తరఫున ఆడటమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది.
అనంతపురం సప్తగిరి సర్కిల్:

అనంతపురం | శనివారం | ఆగస్టు | 19 | 2017 సాక్షి

శుభ్రం చేయకపోతే మందులు తిన్నట్టే



- మందుల అవశేషాలు నివారించకపోతే అనర్థమే
- రైతులు, వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలి
- ఉద్యానశాఖ డిప్యూటీ డైరెక్టర్ బీఎస్ సుబ్బరాయుడు



పాడి-పంట

అనంతపురం అగ్రికల్చర్: ప్రజారోగ్యం దృష్ట్యా కూరగాయల్లో పురుగు మందుల అవశేషాలు లేకుండా చూడాల్సిన బాధ్యత రైతులపై ఉందని ఉద్యానశాఖ డిప్యూటీ డైరెక్టర్ బీఎస్ సుబ్బరాయుడు తెలిపారు. మరోవైపు కూరగాయలు వాడే సమయంలో వినియోగదారులు కూడా కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పురుగుమందులను పిచికారీ చేసిన వెంటనే కూరగాయలను కోసి మార్కెట్‌కు తరలించడం, వినియోగదారులకు అందజేయడం వల్ల మందుల అవశేషాలు అలాగే ఉంటాయన్నారు. అందువల్లే పంట కోతకు ముందు రైతులు, వినియోగించే ముందు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

పురుగు మందుల్లో అనేక రకాలు ఉంటాయి. అందులో కొన్నింటిలో విష పూరిత రసాయనాలు తక్కువగానూ మరికొన్నింటిలో తక్కువగానూ, ఇంకొన్నింటిలో చాలా ఎక్కువ మోతాదులో ఉంటాయి. పంటలకు ఆశించే చీడపీడలు, తెగుళ్ల నివారణకు ఒక్కోసారి రెండు మూడు మందులు కలిపి పిచికారీ చేస్తుంటారు. అధిక దిగుబడుల కోసం ఇటీవల కాలంలో ఎక్కువగా మందులు పిచికారీ చేస్తున్నారు. ఒక్కోసారి మందులు పిచికారీ చేసిన రోజే రైతులు పంట కోసి మార్కెట్‌కు తరలిస్తుంటారు. దీని వల్ల విషతుల్యమైన అవశేషాలు కూరగాయల్లో ఉండే అవకాశాలు ఉన్నాయి. వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు అందజేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది. కూరగాయల పంటల్లో పురుగు మందుల వాడకం, పంట కోయడానికి ముందు పురుగు మందులను బట్టి రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇదే విషయాన్ని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని తెలిపారు.

కూరగాయలు వాడే ముందు జాగ్రత్తలు

కూరగాయలు ఇంటికి తీసుకెళ్లిన తర్వాత ఉప్పు కరిగించిన నీటిలో 10 నిమిషాలు నానబెట్టి శుభ్రం చేసుకుంటే మేలు. కొందరు మొక్కుబడిగానూ మరికొందరు కడగకుండానే వంటల్లో వాడతారు. దీని వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. భూమిలో తయారయ్యే క్యారెట్, ముల్లంగి, ఉర్లగడ్డ లాంటి దుంపలపై మందుల అవశేషాలు కాస్త తక్కువగా ఉంటాయి. క్యాబేజీపై ఒకట్రెండు పొరలు తొలగిస్తే అవశేషాలు పోతాయి. అదే క్యాలీఫ్లవర్‌లో అయితే పురుగు మందుల అవశేషాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి పువ్వును విడివిడిగా తీసి ఉప్పుద్రావణంలో బాగా కడగాలి. టమాట, బెంగ, చిక్కుడు, మిరప లాంటి పంటలకు ఎక్కువగా మందులు వాడతారు కాబట్టి కడగడం మరిచిపోకూడదు. పక్వానికి వచ్చిన బెండకాయలు ఒకట్రెండు రోజుల్లోనే ముదురుతాయి. అందువల్ల మందు కొట్టిన వెంటనే పంట కోయాల్సి ఉంటుంది. దీంతో వినియోగించే సమయంలో జాగ్రత్త తీసుకోవాలి. ఆకుకూరలు, కొత్తిమీరను కూడా కడిగిన తర్వాతే వాడుకోవాలి.

వ్యవసాయ శాస్త్రవేత్తలు అందజేసిన సమాచారం ప్రకారం క్రిమిసంహారక మందుల అవశేషాలు స్థితిగతులు ఇలా ఉంటాయి.
మందుల పిచికారీ తర్వాత ఎన్ని రోజులకు కూరగాయలు కోయాలంటే...

పురుగుమందు	మిరప	బెండ	వంగ	టమోటా	క్యాబేజీ	కాలీఫ్లవర్
కార్బరిల్	5	2	1	2	3-4	5
మోనోక్రోటోఫాస్	13	23	-	5	--	--
ఫాసలోన్	6	7	5	3	7-10	10
డైమిథోమేట్	6	-	7	-	--	--
సైపర్‌మెథ్రిన్	7	7	5	5	7-10	10
క్వినాల్‌ఫాస్	7	15	-	5	5	--
ఫన్‌వల్‌రేట్	25	7	7	10	10-14	--
ఎండోసల్ఫాన్	-	7	5	5	7-10	7-10
ఫెనిట్రోథియాన్	-	7	-	5	7-10	10
మలాథియాన్	-	2	2	4	5	5
డెల్టామిత్రిన్	-	-	2	2	3-4	--

నాలుగు రోజుల్లో వర్షసూచన

అనంతపురం అగ్రికల్చర్: రాగల నాలుగు రోజుల్లో జిల్లాకు వర్షసూచన ఉన్నట్లు రేకుల కుంట వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ బి.రవీంద్రనాథరెడ్డి, డాక్టర్ బి.సహదేవరెడ్డి, సేద్యపు విభాగపు శాస్త్రవేత్త వై.పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈనెల 19 నుంచి 23వ తేదీ వరకు ఆకాశం మేఘావృతమై 15 నుంచి 25 మి.మీ మేర వర్షపాతం నమోదు కావచ్చన్నారు. గంటకు 8 నుంచి 10 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు.

60 మండలాల్లో వర్షం

వారం రోజులుగా జిల్లాలో అక్కడక్కడ తేలిక పాటి వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం కూడా 60 మండలాల పరిధిలో 5 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. అమరాపురం 28.7 మి.మీ, కంబదూరు 24.5 మి.మీ, నల్లమాడ 15.6 మి.మీ, సోమందేపల్లి 12.9 మి.మీ, గాండ్లపెంట 12.1 మి.మీ, యల్లనూరు 11.1 మి.మీ, గుడిబండ 10.2 మి.మీ నమోదైంది. మిగతా మండలాల్లోనూ తేలిక పాటి వర్షం కురిసింది. ఆగస్టు నెల సాధారణ వర్షపాతం 88.7 మి.మీ కాగా ప్రస్తుతానికి 55 మి.మీ వర్షపాతం నమోదైంది.

ఉల్లి@రూ.24

- కిలోపై రూ.2 పెంచడంతో తగ్గిన అమ్మకాలు

అనంతపురం అగ్రికల్చర్: రైతుబజార్‌లో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో ఉల్లిగడ్డలు కిలో రూ.24 ప్రకారం విక్రయిస్తున్నారు. ఈనెల 14, 15 తేదీల్లో కిలో రూ.22 ప్రకారం విక్రయించడంతో ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఉన్నఫలంగా కిలోపై అదనంగా రూ.2 పెంచడంతో విక్రయాలు తగ్గుముఖం పట్టాయి. గత వారం కన్నా బహిరంగ మార్కెట్‌లో ఉల్లిధర కాస్త తగ్గినా ఇక్కడ కొంచెం పెంచడం విశేషం.

నేటి నుంచి 'ప్రత్యామ్నాయ' విత్తనాల పంపిణీ



ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు

అనంతపురం అగ్రికల్చర్: ప్రత్యామ్నాయ పంటలకు సంబంధించి విత్తన పంపిణీ శనివారం నుంచి ప్రారంభిస్తున్నట్లు జేడీఏ కార్యాలయ వర్గాలు తెలిపాయి. అందుకు సంబంధించి యాప్ కూడా సిద్ధమైనట్లు వెల్లడించారు. బయోమెట్రిక్ పద్ధతిలో కంది, ఉలవ, అలసంద, పెసర, మేత జొన్న, కొర్ర, గోరుచిక్కుడు విత్తనాలు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఇక హైబ్రిడి రకానికి చెందిన జొన్న, మొక్కజొన్న, సజ్జ, పొద్దుతిరుగుడు విత్తనాలకు కిలోకు రూ.50 రాయితీ వర్తింపజేశారు. అలాగే బహుధాన్యపు కిట్లు పంపిణీ చేయనున్నారు. ఉచితంగా ఇచ్చే విత్తనాలకు సంబంధించి యాప్ సిద్ధం కావడంతో శనివారం నుంచి 35 మండలాల్లో పంపిణీ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు 1.15 లక్షల క్వింటాళ్లు ప్రత్యామ్నాయ విత్తనాలు కేటాయించగా, అందులో అత్యధికంగా 50 వేల క్వింటాళ్లు ఉలవలు సరఫరా చేశారు. ప్రస్తుతానికి 35 మండలాలకు కొంతవరకు విత్తనాలు సరఫరా అయినట్లు జేడీఏ కార్యాలయ వర్గాలు తెలిపాయి. అందులో జొన్నలు 590 క్వింటాళ్లు, సజ్జలు 150 క్వింటాళ్లు, కొర్ర 77 క్వింటాళ్లు, పెసలు 1,055 క్వింటాళ్లు, ఉలవలు 1,010 క్వింటాళ్లు, అలసందలు 155 క్వింటాళ్లు, కందులు 6 క్వింటాళ్లు, మొక్కజొన్న 722 క్వింటాళ్లు జిల్లాకు చేరినట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో అన్ని రకాల విత్తనాలు 21వ తేదీ నుంచి ఇవ్వనున్నట్లు సమాచారం. విత్తనాలు కావాల్సిన రైతులు ఆయా మండలాల్లోని ఏఓ కేంద్రాలను సంప్రదించాల్సి ఉంటుంది.

ఇన్‌పుట్ కోసం అధికారుల నిర్బంధం



వ్యవసాయాధికారిని అడ్డుకుంటున్న రైతులు

అమడగూరు: ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీలో జాప్యాన్ని నిరసిస్తూ మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఆందోళనకు దిగారు. శుక్రవారం వారంతా మండల కేంద్రంలోని వ్యవసాయాధికారి కార్యాలయానికి చేరుకుని ఏఓ కవితారాణి, ఇతర సిబ్బందిని దాదాపు 4 గంటల పాటు నిర్బంధించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, నెల రోజులుగా తిరుగుతున్నా ఇన్‌పుట్ సబ్సిడీ సొమ్ము ఖాతాల్లో వేయకుండా రేపు, మాపు అంటూ తప్పించు కుంటున్నారంటూ మండిపడ్డారు. తమ సమస్య పరిష్కరించే దాకా ఇక్కడ నుండి కదిలేది లేదన్నారు. ఐదెకరాలకు పైగా భూమి ఉన్నా... రూ.4 నుంచి రూ.5 వేలు మాత్రమే ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు చేశారనీ, అలాగే కొందరికి రూ.30 వేలు మేర ఇన్‌పుట్ సబ్సిడీని ఖాతాల్లో వేసినా... ఆ తర్వాత వాటిని బ్లాక్ చేయించి అందులో నుంచి తిరిగి సగం డబ్బులు వెనక్కి తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ఆందోళనతో ఏం చేయాలో తెలియని ఏఓ కవితారాణి వెంటనే జేడీఏకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. జేడీఏ ఆదేశాల మేరకు తక్కువగా డబ్బులు పడిన వారి పేర్లను నమోదు చేసుకుని వారం రోజుల్లోగా అందరికీ డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు శాంతించి ఆందోళనను విరమించారు.

ఏకపక్ష విచారణ నిలిపివేయండి

- లేదంటే దశల వారీగా ఆందోళనలు
- బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం నేతలు హెచ్చరిక



విచారణాధికారి నారాయణస్వామికి వినతి పత్రం ఇస్తున్న బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం నాయకులు

అనంతపురం అగ్రికల్చర్: ఆకాశరామన్న ఉత్తరాలు, అనామకుల పిటిషన్లను అడ్డుపెట్టుకుని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) వ్యవహారాలపై సెక్షన్ 51 పేరుతో సాగిస్తున్న ఏకపక్ష విచారణను తక్షణం నిలిపివేయాలని బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.రుష్యేంద్రబాబు, కార్యదర్శి మున్వర్‌బాషా, ఏపీసీసీ బీఈఏ రాష్ట్ర నాయకుడు సుఖదేవబాబు తదితరులు శుక్రవారం స్థానిక ఏడీసీసీ బ్యాంకు కార్యాలయంలో సహకారశాఖకు చెందిన విచారాణాధికారి పి.నారాయణస్వామిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, విచారణ పరిధిలో లేని అంశాలపై దృష్టి సారించడం దారుణమన్నారు. ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేసేలా వ్యవహరించడం మంచిది కాదన్నారు. డీసీసీబీ ప్రతిష్టకు భంగం వాటిల్లేలా ఏకపక్షంగా సాగుతున్న విచారణను తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేదంటే దశల వారీగా ఆందోళన కొనసాగిస్తామన్నారు. ఇందులో భాగంగా శనివారం డీసీసీబీ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. విచారణాధికారిని కలిసిన వారిలో డీసీసీబీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి జానకీరామిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట మల్లికార్జునుడు, అనంత పద్మనాభం ఉన్నారు.

బీఏఎస్ స్కూళ్లలో ప్రవేశాలకు నేడు లాటరీ

అనంతపురం ఎడ్యుకేషన్: బెస్ట్ అవైలబుల్ స్కీం (బీఏఎస్) కింద జిల్లాలోని గిరిజన విద్యార్థులకు 2017–18 విద్యా సంవత్సరంలో స్కూళ్లలో ప్రవేశాలకు శనివారం లాటరీ ద్వారా అర్హుల ఎంపిక చేపట్టనున్నారు. ఉదయం పది గంటలకు జిల్లా కేంద్రం అనంతపురంలోని వేమన టెలిఫోన్ భవన్ పక్కనే ఉన్న ఎస్సీ హాస్టల్‌లో ఈ ప్రక్రియ ఉంటుందని గిరిజన సంక్షేమ శాఖ అధికారి కొండల రావు తెలిపారు. 3,5,8 తరగతుల ప్రవేశాలు కల్పించేందుకు తీసే లాటరీకి ఇదివరకే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరుకావాలని సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

రజకులపై వివక్ష తగదు

- ఎస్సీ జాబితాలో చేర్చాలి
- రజక వృత్తిదారుల సమాఖ్య మహాసభలో వక్తలు



ర్యాలీ వస్తున్న రజకులు

అనంతపురం న్యూటౌన్: ఐదు దశాబ్దాలుగా సమాజంలో వివక్షకు గురవుతున్న రజకులను తక్షణమే ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని మాజీ ఎమ్మెల్సీ పి.జె. చంద్రశేఖర్ రావు డిమాండ్ చేశారు. స్థానిక లలిత కళాపరిషత్తులో శుక్రవారం నిర్వహించిన రజక వృత్తిదారుల సమాఖ్య 5వ మహాసభలో ఆయన ప్రసంగించారు. అంతకు ముందు సమాఖ్య జిల్లా కార్యదర్శి లింగమయ్య ఆధ్వర్యంలో కృష్ణ కళామందిరం నుంచి లలిత కళాపరిషత్ వరకూ రజకులు భారీ ర్యాలీ నిర్వహించారు. చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ.. దేశంలోని 18 రాష్ట్రాల్లో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నారని తెలిపారు. 2014లో రజకుల ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. ఆ తర్వాత రజకుల సంక్షేమానికి తిలోదకాలిచ్చారని మండిపడ్డారు. రిజర్వేషన్లను ఎత్తివేసేందుకు పథకం ప్రకారం సామాజికంగా బలంగా ఉన్న ఓసీ కులాలను బీసీల్లోకి చేరుస్తామంటూ ఆయా వర్గాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటున్నాయని అన్నారు. ప్రభుత్వ దురాగతాలను రజకులందరూ సమష్టిగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్, రజక వృత్తిదారుల ఏపీ సమాఖ్య కార్యదర్శి ఆదిశేషయ్య, జిల్లా సహాయ కార్యదర్శి హరికృష్ణ, రజక ఉద్యోగుల సంఘం నాయకులు లింగమయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' బకాయిలు చెల్లించకపోతే ఆందోళన

సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ డిమాండ్


విలేకరులతో మాట్లాడుతున్న రాంభూపాల్

అనంతపురం అర్బన్: జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు చేసిన కూలీలకు బకాయి పడ్డ రూ. 80 కోట్ల బిల్లులను తక్షణమే చెల్లించాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని జిల్లా సీపీఎం కార్యదర్శి వి.రాంభూపాల్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక గణేనాయక్ భవన్‌లో కార్యదర్శి వర్గ సభ్యుడు ఓ.నల్లప్పతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉపాధి నిధులను రాష్ట్ర ప్రభుత్వం సొంత పథకాలకు మళ్లించుకుంటోందని విమర్శించారు. బిల్లులు సకాలంలో విడుదల చేయకుండా కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE

■ అనంతపురం–బళ్లారి హైవేకి ERA ఇంటర్నేషనల్ స్కూల్ ప్రక్కన కల Venture నందు Plots Sale కి కలవు. సంప్ర॥ అనిల్‌కుమార్, 9866190886. [A-3301]

■ అనంతపురం నుండి కదిరి రోడ్డుకు ఇటుకలపల్లి, అనంతలక్ష్మి కాలేజ్ ప్రక్కన డెవలప్‌మెంట్స్‌తో కూడిన ప్రస్తుతం ఇల్లు కట్టుకొనుటకు అనువైన ప్లాట్లు కలవు. ప్లాటు చూడటానికి కారు సౌకర్యం కలదు. సంప్ర॥ 7013353063, 7666955575. [A-3313]

■ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, KIA మోటార్స్ దగ్గర BEL కి ఎదురుగా, సులభ చెల్లుబాటు సదుపాయముతో సంప్రదించండి: 7676100009, www.royalprovince.com [WB-20143]

HOUSE FOR SALE

■ ATP, ఆదర్శనగర్‌లో 5 సెంట్ల స్థలంలో 2 పోర్షన్లు కల్గిన ఇల్లు అమ్మబడును. బ్యాంకు లోన్ సౌకర్యం కూడా కలదు. డైరెక్ట్‌గా సంప్రదించండి (నో బ్రోకర్స్) 9985958360. [A-597604]

బ్రిక్స్ ఫ్యాక్టరీ అమ్మబడును

■ రాప్తాడు మండలం, రామనేపల్లి దగ్గర, నేషనల్ హైవేకి దగ్గరలో 2.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న లైట్ వెయిట్ (ఫ్లైయాష్) బ్రిక్స్ ఫ్యాక్టరీ, స్థలం + మిషనరీతో సహా అమ్మకంనకు కలదు. వివరాలకు సంప్ర॥ 9052656667. [A-3312]

Education

ఉచిత కంప్యూటర్ శిక్షణ

■ పట్టణ పేదరిక, నిరుద్యోగ యువతీ యువకులకు సువర్ణావకాశం. కంప్యూటర్, Tally, AutoCAD నందు ఉచిత శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు. Cont: 9676042701. [A-8453]

ఫ్రీ కంప్యూటర్ ట్రైనింగ్

■ M.R. కంప్యూటర్స్, అనంతపురం నందు ఉచితంగా కంప్యూటర్ కోర్సులకు శిక్షణ ఇవ్వబడును. అడ్మిషన్లకై సంప్రదించండి : 9550064270, 9908407400. [A-3314]

అనోఖా స్పోకెన్ ఇంగ్లీష్ A/C

■ ఇంగ్లీష్ రాకపోతే ఫీజు వాపస్. మా వద్ద ఇంగ్లీషు నేర్చుకుంటే బ్యాంక్ & అన్ని పోటీ పరీక్షల్లో మీరే నెంబర్: 1, సంప్ర : టవర్‌క్లాక్ దగ్గర, శ్రీరామ్ చిట్స్ ఎదురుగా, ATP. 9618220290, 8328557662. [A-597600]

ACE SPOKEN ENGLISH

■ మీ ఇంట్లో ఉంటూ ప్రతి రోజూ 1 గం॥ ఫోన్ ద్వారా ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకుంటున్నారా? (5 am to 11 pm), మీ ఇంట్లోనే హోమ్‌ట్యూషన్ లేదా ఇన్‌స్టిట్యూట్‌లో ట్రైనింగ్ కొరకు 9440741997 (Since:2006) [A-597603]

మహాలక్ష్మి ITI

■ ఎలక్ట్రీషియన్, ప్లంబర్, డీజల్ మెకానిక్ కోర్సులకు, అడ్మిషన్లు జరుగుచున్నవి. మహాలక్ష్మి ITI, వేణుగోపాల్ నగర్, నారాయణ కాలేజ్ దగ్గర, ATP. 9989376326, 9177735074. [A-3265]

Services


GOLD FINANCE

■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

COMPUTERS



BUSINESS OFFER



■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6184]

SERVICES

■ అనంతపూర్, కడప, కర్నూల్ జిల్లాలో ఉన్న LIC మైక్రోఇన్సూరెన్స్‌లో, ఏజెంట్స్ & సబ్ ఏజెంట్స్‌గా మోసపోయిన ప్రజలు అందరూ... ప్లీజ్ కాంటాక్ట్ ✆ 9949008425, 9848510647. K.P. రంగారావు [O-595266]

Wanted

WANTED

■ అనంతపురం పట్టణం టిఫెన్ సెంటర్ నందు పనిచేయుటకు వంటవారు కావలెను. సంప్రదించండి సెల్ : 9441143515, 8309744625 [A-8458]

■ SSN డిఫెన్స్ అకాడమి & SSN ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ వర్క్ చేయుటకు MBA / B.Tech M/F కావలెను. అనంతపురం లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర॥ ✆ 70361 51185, 99515 88535 [O-595437]

■ ఉద్యోగాలు: Maximize సంస్థలో పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 28 సం॥లోపు యువకులు కావలెను. Q: 10th, / Inter, P/F. ట్రైనింగ్‌లో 5-8 వేలు తర్వాత 18 వేలు సంపాదించే అవకాశం. నోఫీజు, ఫ్రీ రూం. 8618518860. [A-8424]

■ శ్రీ ఫ్యాషన్స్ నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ కావలెను. జీతం : 6,000/-. సంప్ర : శ్రీ ఫ్యాషన్స్, 14–176, కమలానగర్, అనంతపురము. సెల్ : 7993874626. [A-3308]

■ ATP లో ఇన్నోవా, టాటాసుమో నడుపుటకు బ్యాడ్జి లైసెన్స్ కల్గిన డ్రైవర్లు కావలెను. Q: 10th పాస్, ఆకర్షణీయమైన జీతం. 100% లోకల్ వారు మాత్రమే సంప్ర॥ 7396778592, 9701636507. [A-597602]

■ Hyd 5స్టార్ హోటల్స్‌లో 20మంది క్యాటరింగ్ బాయ్స్ కావలెను. జీ: 10వేలు, రూం+మీల్స్ బస్‌పాస్ ఫ్రీ.Age:18-25,సంప్ర:6-279, సాయి క్రిష్ణా గ్రూప్. J.Hills, Hyd. 7780115222. [H-595546]

■ హైదరాబాద్ సమీపంలో గల కంపెనీలో మరియు ఫ్యాక్టరీలో వర్క్ చేయుటకు హెల్పర్స్, ప్యాకర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. (చదువు, అనుభవం అవసరం లేదు) రూం + భోజనం ఫ్రీ, జీతం: 10-12 వేలు, కడప – 97039 28465. [L-598097]

■ SHARA కంపెనీ రాయలసీమలో కొత్తగా ప్రారంభించే బ్రాంచ్‌లో 10–డిగ్రీ P/F, వ:18–26 సం॥ యువతీ యువకులకు జాబ్స్ కలవు. Income: 7000–15000/- నోఫీజు, ఫ్రీరూం, ✆ 8179527377. [T-863178]

■ నెల్లూరు, నాయుడు పేట, రేణిగుంట సమీపంలో గల ఫ్యాక్టరీలో వర్క్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్ వైజర్స్ కావలెను. అర్హత: 10th, Age: 20–45, 8 గం॥లు డ్యూటీ, జీతం: 8–10 వేలు, రూం + భోజనం ఫ్రీ, సంప్ర: 97050 94215. [L-598079]

■ Wanted Higher Social Teacher Fluency in English must ready to Work in Rural. F&A. 15K. Contact: 9705386392 [A-8469]

■ శ్రీ సాయిరాం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు అర్హతకు తగిన ఉద్యోగం అనంతపురం (లోకల్) నందు చూపించబడును. Qual: 10th to P.G. సంప్రదించండి 2nd Floor, B.S.N. కాంప్లెక్స్, రాజు రోడ్, ATP. 8977578478. [A-3306]

■ ATP నందు జాబ్ చేయుటకు టెలికాలర్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్, ట్యాలీ అకౌంటెంట్స్, టీచింగ్ ఫ్యాకల్టీ (M/F), వార్డెన్స్, ట్యూటర్స్, సేల్స్ పర్సన్స్, ఆఫీస్ బాయ్స్, ఆయాలు, రిసెప్షనిస్ట్, ANM / GNM వెంటనే కావలెను. 8297196353, 8297269022. [A-3289]

■ అనంతపురం పట్టణంలో 3 స్టార్ హోటల్ యందు పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్, సూపర్ వైజర్స్, ఎక్స్–సర్వీస్‌మెన్, రూమ్ బాయ్స్, హౌస్ కీపింగ్ బాయ్స్ & గర్ల్స్, వంట మనుషులు, పనిమనుషులు స్త్రీ/పు, సప్లయర్స్, ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్స్, పెయింటర్స్, కార్పెంటర్స్ & లేబర్స్, హాస్పిటల్స్ నందు వార్డు బాయ్స్ & గర్ల్స్, ఆయాలు, అర్జెంటుగా కావలెను. సెల్: 9550437944. [A-8457]

■ URGENTLY WANTED TEACHERS: To Teach Social, Physics for 6 to 10th And Social, Science subs for 1to 5th E.M. Classes and Also computer Teacher. 50KM Travelling up & down T.A. with salary. Here staying Free Food& Accommodation. Immediately. Contact: VIGNAN E.M. HIGH. SCHOOL, SOMANDEPALLI, Near Penukonda, Anantapuram (Dist) Cell: 9440416950, 9492625602. [A-3316]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నేడు శనిత్రయోదశి పూజలు

అనంతపురం కల్చరల్:

శ్రావణమాసంలో వచ్చే చివరి శనివారం త్రయోదశి కలిసి రావడంతో శనివారం పలు ఆలయాల్లో శనిత్రయోదశి వేడుకలు ఘనంగా జరుగనున్నాయి. స్థానిక హెచ్చెల్సీ కాలనీలోని చాముండేశ్వరి అమ్మ వారి ఆలయంలో ఉదయం శనేశ్వరస్వామికి తైలాభిషేకాలు, 11 గంటలకు శనైశ్వర మూలమంత్ర హోమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీరాములు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

రోడ్డు నిబంధనలు పాటించక పోతే చర్యలు

అనంతపురం సెంట్రల్: రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని రూరల్ సీఐ కృష్ణమోహన్ సూచించారు. శుక్రవారం రూరల్ మండల పరిధిలోని కక్కలపల్లి, ఆలమూరు రోడ్డు తదితర ప్రాంతాల్లో సీఐ కృష్ణమోహన్, ఎస్ఐ జగదీష్‌లు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రోడ్డు నిబంధనలు అతిక్రమించిన 30 మందిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు. దీంతో పాటు వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.

ఓబీసీల సమస్యల పరిష్కారానికి కృషి

అనంతపురం సెంట్రల్: ఆర్థికంగా, సామాజిక పరంగా వెనుకబడి ఉన్న ఓబీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం బీజేపీ కార్యాలయంలో ఓబీసీ మోర్చా పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబీసీ సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అమర్, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, హరి, వెంకటేశ్వరరావు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం ఎడ్యుకేషన్: 2016–17 విద్యా సంవత్సరానికి సంబంధించి పోస్టుమెట్రిక్ ఉపకార వేతనాల కోసం ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రోశన్న శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ నర్సింగ్, బీపీటీ, ఎంపీటీ, బీయూఎంఎస్, ఎండీ(ఆయుర్వేదిక్), ఎండీ (హోమియో) బీఎస్సీ (అగ్రికల్చర్) బీవీఎస్సీ, లా సెట్ కోర్సుల విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ఆచరణాత్మక అధ్యయనంతో సత్ఫలితాలు



ప్రొఫెసర్ ఎంఎల్ఎస్ దేవకుమార్‌ను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

జేఎన్‌టీయూ: అకడమిక్ విజ్ఞానంతో పాటు ఆచరణాత్మక అధ్యయనంతోనే సత్ఫలితాలు సాధ్యమని జేఎన్‌టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎంఎల్ఎస్ దేవకుమార్ అన్నారు. అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎంబీఏ కోర్సుకు సంబంధించిన మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేర్కొన్నట్లుగా, ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని..అందుకు అనుగుణంగా కృషి చేయాలన్నారు. భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు పెంపొందించుకుంటేనే ఉద్యోగాలు సాధించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ అనంతరాముడు, డైరెక్టర్ ఎం.రమేష్ నాయుడు, ప్రిన్సిపాల్ బండి రమేష్ బాబు, స్కిల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ సురేంద్ర నాయుడు పాల్గొన్నారు.

పూడికతీత పనులపై అలసత్వం వద్దు

● కమిషనర్ పీవీవీఎస్ మూర్తి

అనంతపురం న్యూసిటీ: కాలువలు శుభ్రం చేయించకపోతే ఎలాగని కమిషనర్ పీవీవీఎస్.మూర్తి ప్రజారోగ్యాధికారులను ప్రశ్నించారు. శుక్రవారం కమిషనర్ 23వ డివిజన్‌లోని అంబేడ్కర్ నగర్‌లో పర్యటించారు. కాలనీల్లో ఎప్పటికప్పుడు కాలువల్లోని పూడికను తీయాలన్నారు. అలాగే ఆ ప్రాంతంలోని ఆక్రమణలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు, శానిటరీ సూపర్‌వైజర్ గంగిరెడ్డి, టీపీఓ మునిచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


పూడికతీత పనులు పరిశీలిస్తున్న కమిషనర్

రోడ్లపై ఆవులు


ఫ్లైఓవర్ బ్రిడ్జ్ వద్ద రోడ్డు దాటుతున్న ఆవు

అనంతపురం సిటీ: నగరంలో ఆవుల బెడదతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. దీంతో వాహనదారుల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది. ప్రధానంగా మూడవ రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జ్ వద్ద ఈ సమస్య మరింత జటిలంగా మారింది. ఈ క్రమంలో ట్రాఫిక్‌కి తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. బ్రిడ్జిపై నుంచి వాహనాలు వేగం రావడంతో ఎక్కడ వాహనాలు మూగజీవాలకు ఢీకొంటాయోనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి ఈ ప్రాంతం నుంచి ఆవులను తరలించాల్సిందిగా వారు కోరుతున్నారు.

ఎస్కేయూ ఫిజిక్స్ విద్యార్థుల ఘనత

ఎస్కేయూ: వర్సిటీ ఫిజిక్స్ విభాగం విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి ఘనత సాధించారు. ఏపీ పొల్యూషన్ బోర్డు అందించే ఫెలోషిప్‌కు ఒకరు ఎంపిక కాగా, మరో పరిశోధన విద్యార్థి ఐయూఏసీ సదస్సులో ప్రసంగించే అరుదైన గుర్తింపు దక్కింది. ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు మూడు సంవత్సరాలు పాటు అందించే ఫెలోషిప్‌కు ఎస్కేయూ ఫిజిక్స్ పరిశోధన విద్యార్థిని మేకల లావణ్య ఎంపికయ్యారు. మొదటి రెండు సంవత్సరాలకు ప్రతి నెలా రూ. 25 వేలు, చివరి సంవత్సరం నెలకు రూ. 28 వేలు ఫెలోషిప్ అందచేస్తారు. ఇదే కాక ఏటా రూ.20 వేలు కంటెంజెన్సీ నిధులు జారీ కానున్నాయి. ‘ డెవలప్‌మెంట్ ఆఫ్ ది థిన్ ఫిల్మ్ ప్రావైస్కైట్ సోలార్ సెల్స్’ అనే అంశంపై మూడు సంవత్సరాలు పరిశోధన చేయనున్నారు. వాతావరణంలో కలుషితమైన హానికర పరిస్థితులపై అధ్యయనం చేయనున్నారు.



మేకల లావణ్య, రఘురాం

ఐయూఏసీ సదస్సుకు పీహెచ్‌డీ విద్యార్థి

ఇంటర్–వర్సిటీ అక్సిలరేటర్ సెంటర్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో సెప్టెంబర్ 4 నుంచి 10వ తేదీ వరకు జరగనున్న సదస్సులో ప్రసంగించడానికి ఎస్కేయూ ఫిజిక్స్ పరిశోధన విద్యార్థి రఘురాంకు అవకాశం దక్కింది.‘ స్కూల్ ఆఫ్ క్యారక్టరైజేషన్స్ ఆఫ్ మెటీరియల్ ’ అనే అంశంపై ఆయన ప్రసంగించనున్నారు. ప్రతిభతో ఘనత సాధించిన మేకల లావణ్యకు, రఘురాంకు శుక్రవారం పాలిమర్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ సుబ్బారావు, ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ లక్ష్మయ్య అభినందనలు తెలిపారు.

తపాలా ఉద్యోగులకు ఆన్‌లైన్‌పై శిక్షణ

అనంతపురం రూరల్: తపాలా శాఖ అన్ని పోస్టాఫీసుల్లో అన్‌లైన్ సేవలను తీసుకువచ్చేందుకు వేగంగా కసరత్తు చేస్తోంది. అందులో భాగంగానే ఉద్యోగులకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీసీఎస్ కంపెనీకి చెందిన ప్రతినిధులతో శుక్రవారం ప్రధాన తపాల కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించి తపాల పథకాలను ఏ విధంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలనే ఆంశాలపై శిక్షణ అందించారు. ఈ సందర్భంగా సిస్టమ్ అడ్మిన్ రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ అక్టోబర్ 2లోపు అన్ని శాఖల్లో ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు.

వెలుగులోకి పాత ఎం బుక్కులు


ఎం బుక్కులను పరిశీలిస్తున్న ఇంజినీరింగ్ అధికారులు

అనంతపురం న్యూసిటీ: నగరపాలక సంస్థలో పాత ఎం బుక్కులు బయటపడ్డాయి. శుక్రవారం కమిషనర్ పీవీవీఎస్ మూర్తి గతంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి అడ్వాన్స్ రూపేనా చెల్లించిన మొత్తాన్ని ఇచ్చేందుకు ఎం బుక్కులను పరిశీలించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. 2008, 2009, 2010, 2011, 2012 సంవత్సరాల్లో చేసిన ఎం బుక్కులు ప్రత్యక్షమయ్యాయి. దీంతో కాంట్రాక్టర్లు ఊపిరి పీల్చుకున్నారు.

ఉచిత శిక్షణ ఇప్పించండి

ఎస్కేయూ: పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ కల్పించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ సమాఖ్య విద్యార్థి నాయకుడు సాకే నరేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే సుధాకర్ బాబుకు శుక్రవారం వినతిపత్రం అందచేశారు.

రేపు పెన్షనర్లకు ఉచిత వైద్య శిబిరం

అనంతపురం రూరల్: స్థానిక ఎన్‌జీఓ హోంలో ఆదివారం పెన్షనర్లకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సోమందేపల్లి: మండల కేంద్రంలోని వాల్మీకి సర్కిల్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని గ్రామానికి చెందిన శ్రీరాములు(40) అనే వ్యక్తి గురువా రం రాత్రి మృతి చెందాడు. మృతుడు కూలి పని చేస్తుండేవాడు. వర్షం వస్తుండటంతో ప్రమాదం జరిగినసంఘటన సకాలంలో ఎవరూ గుర్తించకపోవడంతో అతనిని ఆ సుపత్రికి తరలించడంలో ఆలస్యం కావడంతోనే ఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు తెలిసింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వెండితెర — తెలుగు/హిందీ/ఇంగ్లిష్

అనంతపురం

ఎస్వీసినీమాక్స్	– జయ జానకీ నాయక
గౌరి	– ఫిదా
నీలిమ	– రారండోయ్ వేడుక చూద్దాం
త్రివేణి	– జయ జానకీ నాయక
తరంగణి	– ఆనందో బ్రహ్మ
తేజస్విని	– నక్షత్రం
శాంతి	–నేనే రాజు నేనే మంత్రి
సుధ	–జయ జానకీ నాయక
గాయత్రి	– 1947 ఇండిపెండెన్స్ సపరేషన్ (హిందీ)
గంగ	– లై
గౌతమి	– గౌతమ్‌నంద



సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.

మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
   1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
   2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
   3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
   4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)
2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
   3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి
3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
   1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
   3) శశిశేఖర్ వెంపటి
   4) అశోక్ కుమార్ టాండన్
4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
   1) అమెరికా 2) జపాన్
   3) భారత్ 4) సింగపూర్
5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
   1) నైజీరియా 2) ఇథియోపియా
   3) ఈజిప్ట్ 4) అల్జీరియా
6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్సూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
   1) రిలయన్స్ కేపిటల్
   2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
   4) బజాజ్ కేపిటల్
7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్సూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
   1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
   2) వీసా 3) మాస్టర్ కార్డ్
   4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్
8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా-సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
   1) గంగ 2) గోదావరి
   3) నర్మద 4) బ్రహ్మపుత్ర
9. ఏటా ఏప్రిల్ 24వ తేదీన ఏ దినంగా నిర్వహిస్తారు?
   1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
   2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
   3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
   4) జాతీయ సాంకేతిక దినోత్సవం
10. 2017 మేలో 'దేవ్ దేవిదే పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
    1) శ్రీనివాస్ కులకర్ణి
    2) సందీప్ చక్రబర్తి
    3) సోమ్‌నాథ్ భరద్వాజ్
    4) తను పద్మనాభన్
11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
    1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
    3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్
12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
    1) అక్షరాస్యత దశాబ్ది
    2) జీవ వైవిధ్య దశాబ్ది
    3) పేదరిక నిర్మూలన దశాబ్ది
    4) నిరాయుధీకరణ దశాబ్ది
13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
    1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
    3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసెన్పా
14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
    1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ
15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) ఫ్రాన్స్ 2) జర్మనీ
    3) కెనడా 4) జపాన్



జనరల్ స్టడీస్
జీకే & కరెంట్ అఫైర్స్
ప్రత్యేకం

16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
    1) రాజస్థాన్ 2) జమ్ము-కశ్మీర్
    3) హరియాణా 4) పంజాబ్
17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
    1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
    3) అమూల్ థాపర్
    4) వివేక్ మూర్తి
18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
    1) చైనా, జపాన్
    2) మాల్దీవులు, ఫ్రాన్స్
    3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే
19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
    1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
    3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్
20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
    1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
    3) విప్రో 4) ఇన్ఫోసిస్
21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) సునయన సింగ్ 2) మీరా కుమార్
    3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి
22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) రాంశంకర్ కథేరియా
    2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
    4) యోగేంద్ర పాశ్వాన్
23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
    1) ఫ్రాన్స్ 2) ఇటలీ
    3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్
24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
    1) కేరళ హైకోర్టు
    2) అలహాబాద్ హైకోర్టు
    3) గుజరాత్ హైకోర్టు
    4) రాజస్థాన్ హైకోర్టు
25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
    1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
    3) స్వీడన్ 4) పోలాండ్
26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
    1) 7.1 2) 7.5
    3) 8.1 4) 8.2
27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
    1) చైనా 2) అమెరికా
    3) జర్మనీ 4) మెక్సికో
28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
    1) ఫ్రాన్స్ 2) యూకే
    3) జపాన్ 4) రష్యా
29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
    1) కెనడా 2) అర్జెంటీనా
    3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్
30. 2017 జూన్ 1న 18వ భారత్ - రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
    1) మాస్కో 2) వ్లాదివోస్తోక్
    3) సెయింట్ పీటర్స్‌బర్గ్
    4) ఎకాతెరిన్‌బర్గ్
31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
    3) కొలంబియా 4) పెరూ
32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
    1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
    3) కావ్య శివశంకర్
    4) మీరా దెథియా
33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
    1) పెంటేల హరికృష్ణ (భారత్)
    2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
    3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
    4) డింగ్ లీరెన్ (చైనా)
34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
    1) బెంగళూరు ఎఫ్‌సీ
    2) మోహన్ బాగాన్
    3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ
35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
    1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
    3) భారత్ 4) ఆస్ట్రేలియా
36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
    1) విరాట్ కోహ్లీ
    2) రవిచంద్రన్ అశ్విన్
    3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజారా
37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
    1) నేపాల్ 2) భారత్
    3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక
38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
    1) సెబాస్టియన్ వెటెల్
    2) కిమీ రైకొనెన్
    3) లూయిస్ హామిల్టన్
    4) నికో రోస్‌బర్గ్
39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
    1) చైనా 2) ఇండోనేసియా
    3) దక్షిణ కొరియా 4) భారత్
40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ-2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
    1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
    3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు

1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభభాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫీ అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేద్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం

The synonym of Evidence is:



K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.



BANK
POs, Clerks
Special
English Language

1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination
4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman <u>Rushdie's maintained that his writing has</u> all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly <u>reduce the risk of rickets and also aid for</u> sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim <u>to save nothing less than</u> the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents <u>lies the clauses that make a fool</u> out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that <u>to do it endangers</u> the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful


34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2

ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?




మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిర గిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉపగ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.



ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా



ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి



ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.


root	k	r	l	i	z	a	r	d	z
hike	r	n	e	k	c	i	h	c	g
nail	e	d	q	a	h	i	z	z	n
lizard	k	a	x	e	s	z	k	d	o
donkey	c	x	m	e	c	t	n	o	y
crayon	a	s	s	k	a	o	a	n	a
chicken	r	r	u	i	n	o	i	k	r
cracker	c	e	w	h	w	r	l	e	c
	k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.



అంకెలు కలపండి.. రంగులు వేయండి



అనంతపురం | శనివారం | ఆగస్టు | 19 | 2017

సాక్షి

మధుర జ్ఞాపకం..



కాక్కొరొక్కో..

వేల మాటల్లో చెప్పలేని భావాన్ని ఒక్క ఛాయాచిత్రం విశదీకరిస్తుంది. ఆనందం.. విషాదం.. బాధ.. సంతోషం.. సన్నివేశాలు ఎన్ని ఉన్నా.. వాటిని జీవిత కాలం పదిలం చేసేదే ఛాయా చిత్రం. అందుకే దశాబ్దాలుగా ఫొటోగ్రఫీకి తిరుగులేని ఆదరణ లభిస్తోంది. కాలమేదైనా.. ఒక్క ఫొటో ఉంటే చాలు ఆ క్షణాలను మధుర జ్ఞాపకాలుగా దాచిపెట్టుకునేందుకు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఫొటోగ్రఫీ సైతం కొత్త పుంతలు తొక్కుతూ వస్తోంది. బ్లాక్ అండ్ వైట్ కాలం నుంచి మల్టీ కలర్ జమానా వరకూ సహజత్వం ఉట్టిపడేలా ఫొటోలు తీయడం ఓ అద్భుత కళగా వస్తోంది. ఈ నేపథ్యంలోనే ఫొటోగ్రాఫర్లలోని నైపుణ్యాన్ని గుర్తించి, ప్రోత్సహించేందుకు ప్రపంచంలో వారికంటూ ఓ ప్రత్యేక దినాన్ని కేటాయించడం అభినందనీయం. ఆ రోజు రానేవచ్చింది. శనివారం ప్రపంచ ఫొట్రోగఫీ దినోత్సవాన్ని జరుపుకునేందుకు జిల్లాలోని ఫొటోగ్రాఫర్లు ఏకంకానున్నారు.

- ఫొటోలు : జి.వీరేష్/ డి.మహబూబ్‌బాషా



కరువుకు దర్పణం..
ఒట్టిపోయిన శింగనమల చెరువు



తాగునీటి కోసం ఎన్ని పాట్లో..



సూర్యోదయం.. కరాటే సాధన



సూర్యాస్తమయం.. ఇంటి దారి

హెడ్‌కానిస్టేబుళ్లకు పదోన్నతి

అనంతపురం సెంట్రల్: జిల్లాలో 17 మంది హెడ్‌కానిస్టేబుళ్లకు ఏఎస్‌ఐలుగా పదోన్నతి కల్పిస్తూ ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 1987, 1989,1990 బ్యాచ్‌కు చెందిన జనార్దన్ (రాప్తాడు), దేవదాస్ (ఎన్‌పికుంట), ఖాసీం (డీహీరేహాళ్), ఖాదర్‌బాషా (ఆత్మకూరు), నాగరాజు (సీసీఎస్), రమణారెడ్డి (ఓడీసీ), గురుమూర్తి (కళ్యాణదుర్గం), రామాంజనేయులు (హిందూపురం వన్‌టౌన్), మహబూబ్‌బాషా (అనంతపురం నాల్గవ స్టేషన్), బ్రహ్మానందరెడ్డి(చిలమత్తూరు), బాలరాజు (హిందూపురం టూటౌన్), అన్వర్‌ఖాన్ (ఉరవకొండ), సత్తార్ (విడపనకల్లు), రాజాప్రసాద్ (పీసీఆర్, అనంతపురం), రామలింగారెడ్డి (అనంతపురం ట్రాఫిక్)లు పదోన్నతులు పొందిన వారిలో ఉన్నారు. పదోన్నతుల కల్పించడంపై పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు త్రిలోక్‌నాథ్, కార్యదర్శి సుధాకర్‌రెడ్డిలు డీఐజీ, ఎస్పీలకు కృతజ్ఞతలు తెలిపారు.

అత్యాధునిక టెక్నాలజీతో సత్వర సేవలు

అనంతపురం సెంట్రల్: అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజలకు సత్వర సేవలు అందించడంతో పాటు పోలీసు విధులు సులభతరం అవుతాయని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ సూచించారు. పోలీస్‌స్టేషన్‌లో జరిగే ప్రతి పనినీ ఎలక్ట్రానిక్ క్రైం రికార్డు బ్యూరో అప్లికేషన్‌లో ఎలా నిక్షిప్తం చేయాలో పోలీసు అధికారులకు శుక్రవారం నగరంలోని పోలీసు కాన్ఫరెన్స్‌హాల్లో అవగాహన కల్పించారు. ఎస్పీ మాట్లాడుతూ ఈ అప్లికేషన్ వలన పోలీసు విధుల్లో చాలా ఉపయోగాలున్నాయన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న హత్యలు, ఆత్మహత్యలు, కిడ్నాపులు, అత్యాచారాలు లాంటి పెద్ద ఘటనలు నుంచి చిన్నచిన్న పెట్టీ కేసుల వరకూ బాధితుల ఫిర్యాదులు, కేసుల నమోదు, నిందితుల అరెస్ట్, చార్జిషీటు దాఖలు వరకూ ఏరోజుకారోజు వివరాలను అప్లికేషన్‌లో నిక్షిప్తం చేయాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగే నేరాలే కాకుండా ట్రాఫిక్, పోలీస్ కంట్రోల్ విభాగం, ఈ చలానా తదితర విభాగాల పనితీరును ఏరోజుకారోజు అప్లికేషన్‌లో పొందుపర్చవచ్చో భవిష్య ఇన్నోవేషన్ సంస్థ నిర్వాహకులు ప్రొజెక్టర్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. చెడు నడత కలిగిన వ్యక్తులు, నిందితులపై సులువుగా నిఘా పెట్టడం, గుర్తించడంపై వివరించారు. కార్యక్రమంలో డీఎస్పీలు మల్లికార్జున, వెంకటరమణ, శ్రీధర్‌రావు, నరసింగప్ప, వెంకటరమణ, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.




పాల్గొన్న పోలీసు అధికారులు (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్

టీబీ డ్యాం నీటి మట్టం

	ప్రస్తుతం	గత ఏడాది
నీటిమట్టం	: 1617.75 అడుగులు	1617.75 అడుగులు
ఇన్‌ఫ్లో	: 4988 క్యూసెక్కులు	12150 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	: 642 క్యూసెక్కులు	7728 క్యూసెక్కులు
నీటి నిల్వ	: 52.354 టీఎంసీలు	52.354 టీఎంసీలు

వైభవంగా ఉట్ల పరుస

ఉరవకొండ: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శుక్రవారం ఉట్ల పరుస వైభవంగా జరిగింది. ఈఓ అక్కిరెడ్డి, ప్రధాన అర్చకులు ద్వారకనాథచార్యులు ఆధ్వర్యంలో శ్రీవారి ఉత్సవ మూర్తులను ఆమిద్యాల పెన్నోబులేసుడి ఆలయం నుంచి పెన్నహోబిలానికి తీసుకొచ్చారు. అనంతరం స్వామి వారికి అభిషేకం, మహామంగళహారతి, కుంకమార్చన నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనృసింహున్ని ప్రత్యేక పల్లకీలో ఆలయ పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం యువకులు ఉట్లపరుసలో పాల్గొని, ఉట్టిని పగులగొట్టారు.



శ్రీవారిని ఊరేగిస్తున్న దృశ్యం

కనులపండువగా సామూహిక వరలక్ష్మీ వ్రతం




సామూహిక వరలక్ష్మీ వ్రతంలో మహిళలు (ఇన్‌సెట్‌లో) అమ్మవారు

కదిరి: ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శుక్రవారం శ్రావణలక్ష్మి సామూహిక వరలక్ష్మీ వ్రతాలు కనుల పండువగా సాగాయి. తొలుత ఆలయంలో నారసింహుడితో పాటు అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి విశేషంగా అలంకరించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని మేళతాళాలతో కళ్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అప్పటికే అక్కడికి మహిళా భక్తులు పెద్దసంఖ్యలో చేరుకొని సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్నారు. అర్చక బృందం అమ్మవారికి పూజలు నిర్వహించిన మీదట ప్రధాన అర్చకులు వరలక్ష్మీ వ్రతం విశేషాన్ని వివరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ వెంకటేశ్వరరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ నరేంద్రబాబు, సభ్యులు రఘునాథరెడ్డి, కటికెల వరలక్ష్మి, కరె నాగరాజు, రొడ్డారపు నాగరాజు, గంగులమ్మ, ఇతర పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం | శనివారం | ఆగస్టు | 19 | 2017 సాక్షి

బాగా చదువుకోవాలి...మంచి ఉద్యోగం సంపాదించాలి.....బాల్యంలో అతని లక్ష్యమిది. కానీ కుటుంబ పరిస్థితులు అడ్డుగా నిలిచాయి. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి. ఫలితంగా 5వ తరగతి పూర్తకాగానే తండ్రే చదువు మాన్పించాడు. ఏం చేయాలో తెలియని స్థితిలో కూలి పనులకు సిద్ధమయ్యాడు. విషయం తెలుసుకున్న ఆ ఊర్లోని స్కూల్ ప్రధానోపాధ్యాయుడు చొరవ తీసుకుని ఆ చిన్నారిని మళ్లీ బడిబాట పట్టించాడు. ఆర్థిక సమస్యల సుడిగుండాన్ని అధిగమించాలంటే చదువు ఒక్కటే మార్గమని భావించిన ఆ విద్యార్థి కూడా కసితో చదువుకున్నాడు. మంచిస్థాయికి ఎదిగాడు. ఈరోజు వివిధ తరగతుల పిల్లలు చదువుకునే అనేక పాఠ్యాంశాలు, టీచర్లు సులభంగా బోధించేందుకు అవసరమయ్యే అనేక మాడ్యూల్స్ రూపకర్తగా ఎదిగాడు. ఆయనే సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి కాటాబత్తిన సుబ్రమణ్యం.



జీవితమే పాఠం

- ఆర్థిక సమస్యలతో ఆగిన చదువు
- గురువు ప్రోద్బలంతో మళ్లీ బడిబాట
- లక్ష్యాన్ని చేరుకున్న కాటాబత్తిన సుబ్రమణ్యం
- టీచర్ల శిక్షణ మాడ్యూల్స్ రూపకర్తగా ఎదిగిన ఎస్ఎస్ఏ పీఓ

సక్సెస్ స్టోరీ

అనంతపురం ఎడ్యుకేషన్:

వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలోని కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాండురంగయ్య, సుబ్బలక్ష్మమ్మ దంపతులకు ఆరుగురు సంతానం. వీరిలో నాల్గో సంతానం సుబ్రమణ్యం. ఈయనకు ముగ్గురు అక్కలు, ఒక చెల్లెలు, తమ్ముడు ఉన్నారు. చేనేత కులానికి చెందిన తండ్రి పాండురంగయ్య కులవృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. అయితే ఒక్కడే ఇంత కుటుంబాన్ని పోషించడం భారంగా మారడంతో తన బిడ్డలను పాఠశాలకు పంపించేందుకు ఆసక్తి చూపలేకపోయారు. ఈ క్రమంలోనే 5వ తరగతి పూర్తిచేసిన సుబ్రమణ్యంను బడి మాన్పించాడు.



భార్య, కూతురు, కుమారుడితో సుబ్రమణ్యం

వెన్నుతట్టి ప్రోత్సహించిన గురువు

తండ్రి నిర్ణయంతో సుబ్రమణ్యం చదువుకు ఫుల్‌స్టాప్ పడింది. విషయం తెలుసుకున్న స్కూల్ ప్రధానోపాధ్యాయుడు జోడలగల కృష్ణయ్య వెన్నుతట్టి ప్రోత్సహించాడు. ఆయన చొరవతోనే సుబ్రమణ్యం 6వ తరగతిలో చేరాడు. ఇంటర్మీడియెట్ వరకు మాధవరంలోనే చదువుకున్నాడు. తర్వాత రాయచోటిలో ప్రభుత్వ టీటీఐలో ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేశారు. ఆ తర్వాత చదువంతా దూరవిద్య విధానంలోనే సాగింది. గణితం, ఆర్ట్స్‌లలో రెండు డిగ్రీలు.. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ (గణితం), ఎంఏ (ఎకనామిక్స్) పూర్తి చేశారు. అలాగే ఎంఈడీ, ఎంఫిల్‌తో పాటు ద్రవిడియన్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తి చేశారు.

స్పెషల్ టీచరుగా ఉద్యోగంలో చేరి...

సుబ్రమణ్యం తన 21 ఏటలో రూ. 398 జీతంతో స్పెషల్ టీచరుగా ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టాడు. తర్వాత 1989లో రెగ్యులర్ ఎస్జీటీగా, 1996లో స్కూల్ అసిస్టెంట్‌గా, 2001లో డైట్ అధ్యాపకుడిగా పదోన్నతులు పొందారు. ఏపీపీఈపీ మొదలుకుని నేటి ఎల్ఈపీ వరకు అనేక విద్యా కార్యక్రమాల్లో రీసోర్స్‌పర్సన్‌గా, రాష్ట్ర పరిశీలకులుగా, పాఠ్య పుస్తక రచయితగా, ఉపాధ్యాయ శిక్షణకు కావాల్సిన మాడ్యూల్స్ రూపకర్తగా సేవలందించారు. దాదాపు 150కి పైగా మాడ్యూల్స్‌ను సుబ్రమణ్యం రూపొందించారు. ఎన్‌సీఎఫ్–2005 (జాతీయ విద్యా ప్రణాళిక చట్రం) ఆధారంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన ఏపీఎస్‌సీఎఫ్–2011 ఆధారపత్రాల రూపకల్పనలో పాలుపంచుకున్నారు. రాష్ట్రస్థాయిలో ఎస్ఆర్‌జీలకు శిక్షణలు ఇచ్చేందుకు సోషల్‌స్టడీస్ టీం లీడరుగా పని చేశారు. దాదాపు 300 పైచిలుకు శిక్షణలు కూడా ఇచ్చాడు. 6–9 తరగతుల తెలుగు, ఇంగ్లిష్ మీడియం సోషల్ పాఠ్యపుస్తకాల రచయితగా, సిలబస్ రూపకర్తగా తన బాధ్యతను సమర్థంగా నిర్వర్తించారు.

పిల్లలిద్దరూ చదువరులే

సుబ్రమణ్యం భార్య శ్రీదేవి గృహిణి, వీరికి కూతురు సాయి మౌనిశ్రీ, కుమారుడు సాయి జశ్వంత్ సంతానం. కూతురు ఎంటెక్ చివరి సంవత్సరం చదువుతుండగా.. కుమారుడు సీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు.



అప్పటి విద్యాశాఖ మంత్రి శైలజనాథ్‌తో ప్రశంశాపత్రం అందుకుంటూ..

చదువుతోనే భవిత

ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు ఇలాంటివన్నీ తాత్కాలిమే. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదువుకుంటే కచ్చితంగా ప్రతి ఒక్కరికీ మంచి భవిష్యత్ ఉంటుంది. ఆర్థిక ఇబ్బందులతో నేను బడి మానేసి ఉంటే.. నా పరిస్థితి మరోలా ఉండేది. నా గురువు బోడలగల కృష్ణయ్య ప్రోద్బలంతోనే బడిబాట పట్టాను. ఆర్థిక ఇబ్బందులు అధిగమించాలంటే మంచి ఉద్యోగం సాధించాలని మనుసులో నాటుకుపోయింది. దీంతో బాగా చదువుకుని ఉద్యోగం సాధించాను.

– సుబ్రమణ్యం, పీఓ, ఎస్ఎస్ఏ

నిరంతర తపన

మారుతున్న కాలానుగుణంగా ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సమాచారాన్ని ఎప్పటికప్పడు చేరవేసేందుకు సుబ్రమణ్యం కృషి చేశారు. నూతన పాఠ్యప్రణాళిక తయారీలోనూ కీలకంగా పని చేశారు. అలాగే ఎన్‌సీఈఆర్టీ, ఎన్‌యూఈపీఏ, ఆర్ఐఈ, సీసీఆర్‌టీ వంటి జాతీయ సంస్థల్లో శిక్షణలు పొందారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విద్యాశాఖ పనితీరును తెలుసుకునే క్రమంలో మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటించారు.



ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తూ...



ఇందిరమ్మ కాలనీలో నీటి కోసం ఇలా బారులు తీరిన బిందెలు

దత్తత గ్రామం

బేలోడు....
గుమ్మఘట్ట మండంలోని ఓ గ్రామం.
మౌలిక వసతులకు నోచుకోని ఓ పల్లె. కనీస సౌకర్యాలకు కూడా లేకపోవడంతో ఇక్కడి వారంతా సమస్యలతోనే సహజీవనం చేసేవారు. అయితే మూడేళ్ల క్రితం అప్పటి ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి ఈ పల్లెను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. దీంతో జనమంతా తమ గ్రామంలో మౌలిక సౌకర్యాలు మెరుగుపడుతాయని, ఊరు రూపరేఖలే మారిపోతాయని సంబరపడ్డారు. అయితే మూడేళ్లయినా గ్రామంలో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదు. ఈలోపు పదవీకాలం పూర్తవడంతో మెట్టు మాజీ కాగా...ఆయన ఇచ్చిన హామీలన్నీ గాలిలో కలిసిపోయాయి.
- గుమ్మఘట్ట:

మెట్టు దిగిన ఎమ్మెల్సీ హామీలన్నీ గోవింద

గ్రామం: బేలోడు, నియోజకవర్గం: రాయదుర్గం
జనాభా: 2,100 ఓటర్లు: 1,320
దత్తత తీసుకున్నది: తాజా మాజీ ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి

- బేలోడు.. సమస్యలు బోలెడు
- మెట్టు .. ఒక్కహామీ తీర్చింటే ఒట్టు..!
- కనిపించని డ్రైనేజీలు • అధ్వానంగా రోడ్లు
- ఇబ్బందుల్లో గ్రామీణులు

ఇల్లు..పొలం కొన్నా.. గ్రామ సమస్యలు తీర్చలేదు

బోలోడు గ్రామం సమీపంలోనే బీటీ ప్రాజెక్టు ఉంది. ఎప్పటికైనా ఈ ప్రాంతంలోని భూములకు మంచి ధర లభిస్తుందన్న ఉద్దేశంతో ఈ గ్రామంలో ఇల్లు కట్టి...పొలాలు కొనుగోలు చేసిన మెట్టు గోవిందరెడ్డి..గ్రామంలోని సమస్యలు మాత్రం పూర్తిగా విస్మరించారు. ప్రతి ఇంటికీ మొక్కలు పెంచి తీరుతామన్న ఆయన హామీ కార్యరూపం దాల్చలేదు. ఇక మరుగుదొడ్ల నిర్మాణ బాధ్యతను ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థకు అప్పజెప్పి చేతులు దులుపుకున్నారు. గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు ఊసే లేకుండా పోయింది. ఇప్పటికీ గ్రామంలోని చాలా మంది పింఛన్లు అందడం లేదు. ఇక సీసీ రోడ్లు లేకపోవడంతో వర్షాకాలం జనం బురదగుంటగా మారిన రోడ్లపైనే నడవాల్సి వస్తోంది. డ్రైనేజీల నిర్మాణం చేపట్టకపోవడంతో మురుగునీరంతా రోడ్లపైనే ప్రవహిస్తోంది.

ఇందిరమ్మ కాలనీలో సౌకర్యాలు అధ్వానం

గ్రామం చివరలో ఉన్న ఇందిరమ్మ కాలనీలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. మెట్టు గోవిందరెడ్డి పొలానికి వెళ్లాలంటే నిత్యం ఈ కాలనీ దాటుకునే వెళ్లాలి. అయితే కాలనీలో నెలకొన్న సమస్యలను ఆయన ఏనాడు పట్టించుకోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుక్కెడు తాగునీరు దొరక్క ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎస్సీ కాలనీకి ఎక్కిళ్లు..



అర్థంతరంగా ఆగిన మరుగుదొడ్డి నిర్మాణం

గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య తీవ్రతరమైంది. గ్రామంలో రెండు తాగునీటి పథకాలు ఉన్నా... ఆశించిన స్థాయిలో నీరు రాకపోవడంతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీకి శాశ్వత తాగునీటి సమస్య తీరుస్తామన్న పాలకుల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి.

చెవిలో పూలు పెట్టారు



ప్రజల చెవిలో పువ్వులు పెట్టడం ఈ ప్రభుత్వానికి అలువాటే. ఎమ్మెల్సీ గోవిందరెడ్డి గ్రామాన్ని దత్తత తీసుకున్నా...ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పనీ చేయలేదు. దత్తత తీసుకున్న కొత్తలో మంత్రులు, జిల్లా అధికారులతో కొద్ది రోజులు హడావిడి చేయడం చూసి.. మా గ్రామ రూపు రేఖలు మారిపోతాయని భ్రమించాం. హామీల్లో ఒక్కంటంటే ఒక్కటీ ఆయన నెరవేర్చలేకపోయారు.

– జయరామిరెడ్డి, స్థానికుడు

ఎలాంటి అభివృద్ధి లేదు



ఇందిరమ్మ కాలనీలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. పేరుకే దత్తత గ్రామం కానీ...మచ్చుకై నా అభివృద్ధి కనిపించడం లేదు. గోవిందరెడ్డి చెప్పిన మాటలు నమ్మిన ప్రజలు ఇపుడు మమ్మల్ని నిలదీస్తున్నారు. సమాధానం చెప్పలేక పోతున్నాం. మంత్రిగారైనా బేలోడు సమస్యలు తీర్చాలి.

– బోయ రామాంజినేయులు, వార్డు సభ్యుడు, బేలోడు

అభివృద్ధికి సహకరిస్తాం

బేలోడును అభివృద్ధి చేయాలని మెట్టు గోవిందరెడ్డి ధృడ సంకల్పంతో ఉన్నారు. ఆయన కోరిక నేరవేర్చేందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తామం

- బేలోడును మెట్టుగోవింద రెడ్డి దత్తత తీసుకున్న సమయంలో అప్పటి ప్రభుత్వ చీఫ్‌విప్, ప్రస్తుత గ్రామీణ గృహ నిర్మాణశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు ఇచ్చిన హామీ ఇది.



దత్తత తీసుకున్న రోజు మంత్రి, తోటి ప్రజాప్రతినిధులతో కలసి మొక్కలు నాటుతున్న మెట్టు గోవిందరెడ్డి

దత్తత సమయంలో ఎమ్మెల్సీ ఇచ్చిన హామీలు

- ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి ఏర్పాటుతో పాటు రెండు మొక్కలు పెంచి తీరుతాం.
- గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి చూపుతాం
- అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయిస్తా
- గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తాం.



టీటీ రాకెట్ .. హిమప్రియ

- ఏడాదిలోనే మూడు విజయాలు
- సబ్–జూనియర్ స్థాయిలో స్టేట్ నంబర్–1 ర్యాంకు
- అనతి కాలంలోనే పేరుతెచ్చుకున్న అనంత చిన్నారి

వేసవి సెలవుల్లో సరదాగా టేబుల్ టెన్నిస్ బ్యాట్ పట్టిన ఆ అమ్మాయి...ఏడాది తిరిగే కల్లా విజయాలకు చిరునామాగా మారింది. ప్రస్తుతం సబ్ జూనియర్ స్థాయిలో రాష్ట్రంలోనే మొదటి ర్యాంకులో కొనసాగుతోంది. తల్లిదండ్రుల ప్రోత్సాహం...కోచ్‌ల సహకారంతో ప్రతి టోర్నీలోనూ విజేతగా నిలుస్తోంది. దేశం తరఫున ఆడటమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

అనంతపురం సప్తగిరి సర్కిల్:

అనంతపురానికి చెందిన హిమప్రియ 2013లో అనంతపురం క్లబ్‌లో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంపులో చేరి సరదాగా టేబుల్ టెన్నిస్ (టీటీ) ఆడేది. అయితే రానురాను టీటీపై మక్కువ పెంచుకున్న ఆ చిన్నారి... కోచ్ రాజశేఖర్‌రెడ్డి సాయంతో తన ప్రతిభకు పదను పెట్టుకుంది. 2014లో జరిగిన మినీ క్యాడెట్ విభాగంలో 4 ర్యాంకింగ్ టోర్నీల్లో మూడింట్లో విజేతగా నిలిచింది. ఆతర్వాత 2015లో జరిగిన క్యాడెట్ విభాగంలో 4 ర్యాంకింగ్ టోర్నీలో పాల్గొంటే వాటిలో రెండిట్లో విజేతగా నిలిచింది. ఒక టోర్నీలో రన్నరప్‌గా నిలిచింది. మరో టోర్నీలో సెమీస్‌కు చేరి వెనుదిరిగింది.

నాలుగు టోర్నీల్లోనూ విజేత..

- ఈ ఏడాదిలో నిర్వహించిన నాలుగు టోర్నీల్లోనూ మొదటి స్థానంలో నిలిచి సబ్–జూనియర్ విభాగంలో రాష్ట్రంలోనే నంబర్ వన్ ర్యాంకింగ్‌ను దక్కించుకుంది. ఇక సెప్టెంబర్‌లో అనంతలోనే నిర్వహించనున్న స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో రాణించి తన స్థానాన్ని నిలుపుకోవాలని కృషి చేస్తోంది.

జాతీయస్థాయిలోనూ సత్తా

- హిమప్రియ ఐదుసార్లు జాతీయస్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించింది. వాటిలో క్యాడెట్ విభాగంలో రాజమండ్రిలోనూ, కొలకత్తాలోనూ పాల్గొంది.
- సెంట్రల్ బోర్డ్ స్కూల్ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) జాతీయస్థాయి టోర్నీలో పాఠశాల నుంచి ప్రాతినిధ్యం వహించింది.
- అండర్–14 విభాగంలో స్కూల్ గేమ్స్‌లోనూ, అంతర్ పాఠశాలల టోర్నీలోనూ జాతీయ విభాగంలో ప్రాతినిధ్యం వహించింది.

కుటుంబ నేపథ్యం

హిమప్రియ తండ్రి మాధవరెడ్డి ఉపాధ్యాయుడు, తల్లి అనిత గృహిణి. సోదరి భవ్యప్రియ కూడా హిమప్రియలాగే టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి. మినీ క్యాడెట్ రాష్ట్ర టోర్నీలో విన్నర్‌గా నిలిచింది. అంతర్ పాఠశాలల టోర్నీలో అండర్–12 విభాగంలో విన్నర్‌గా నిలిచింది. హిమప్రియ ప్రస్తుతం గార్లదిన్నె శివారులోని అక్షర పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. క్రీడలతోపాటు చదువులోను తన సత్తా చాటుతోంది.





టేబుల్‌టెన్నిస్‌లో ప్రాక్టీస్ చేస్తున్న హిమప్రియ

దేశం తరఫున ఆడాలి

ప్రస్తుతం నా దృష్టంతా అనంతలో జరిగే స్టేట్ చాంపియన్‌షిప్‌పైనే ఉంది. భవిష్యత్తులో భారత్ తరఫున టేబుల్ టెన్నిస్ ఆడలాన్నదే నా లక్ష్యం. ఆ దిశగా కృషి చేస్తున్నాను. నా విజయంలో కోచ్, తల్లిదండ్రుల పాత్ర మరువలేనిది. నా ఆటతీరును మరింత మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నిస్తున్నా.

- హిమప్రియ